ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 151 | ఆదివారం 1 మార్చి 2026 | పేజీలు -10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుండి 8.30 వరకు
సా.4 గం.నుండి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుండి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

## బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు.. 20 మంది
# సజీవదహనం



- సామర్లకోట మండలంలో విషాదం..
- బాణాసంచా తయారీ కేంద్రంలో విపత్తు..
- మంటల్లో చిక్కుకున్న కార్మికులు పలువురు మృతి...
- గాయపడినవారికి అత్యవసర చికిత్స..
- పేలుడు తీవ్రతతో షెడ్డు పూర్తిగా ధ్వంసం..
- కార్మికుల కుటుంబాల్లో విషాదఛాయలు..
- కారణాలపై దర్యాప్తు, ప్రభుత్వం నుంచి సహాయ చర్యలు ప్రారంభం

**కాకినాడ (తెలుగోడు),ఫిబ్రవరి 28 :**

కాకినాడ జిల్లాలో శనివారం చోటుచేసుకున్న భారీ పేలుడు ఘోర విషాదానికి దారితీసింది. జిల్లా పరిధిలోని సామర్లకోట మండలంలో ఉన్న ఓ ప్రైవేట్ బాణాసంచా తయారీ కేంద్రంలో అకస్మాత్తుగా సంభవించిన విస్ఫోటనం కారణంగా కనీసం 20 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. మరికొందరు తీవ్రంగా గాయపడగా, వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.శనివారం మధ్యాహ్నం సమయంలో భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో పరిసర ప్రాంతాలు ఒక్కసారిగా వణికిపోయాయి. మంటలు ఆకాశాన్ని అంటడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. పేలుడు తీవ్రత అంతగా ఉండడంతో భవనం పూర్తిగా ధ్వంసమై శిథిలాలుగా మారింది. ఆ సమయంలో లోపల పనిచేస్తున్న కార్మికులు బయటకు రావడానికి అవకాశమే లేకుండా మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించారు. శిథిలాల మధ్య చిక్కుకున్న వారిని బయటకు తీయడానికి గంటల తరబడి సహాయక చర్యలు కొనసాగాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయిన స్థితిలో బయటపడటంతో పరిస్థితి హృదయ విదారకంగా మారింది.గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటన స్థలాన్ని పోలీసులు ముట్టడి చేసి ఆధారాలు సేకరిస్తున్నారు. పేలుడు ఎలా జరిగింది? భద్రతా ప్రమాణాలు పాటించారా? అనే అంశాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు హృదయాన్ని కలచివేస్తున్నాయి. రోజువారీ కూలి పనిపై ఆధారపడి జీవించే కార్మికులు 2లో

## సంక్షేమ పథకాలే
# భరోసా



- పింఛన్ల పంపిణీతో పాటు అభివృద్ధి, ఆరోగ్య కార్యక్రమాలకు శ్రీకారం..
- లబ్ధిదారులతో ఆప్యాయంగా ముచ్చటించి సమస్యల వివరాలు తెలుసుకున్న సీఎం..
- జిల్లాలో 2.69 లక్షల మందికి రూ.114.83 కోట్ల పింఛన్ల పంపిణీ..
- రాష్ట్రవ్యాప్తంగా 62.76 లక్షల అర్హులకు రూ.2,725 కోట్లు కేటాయింపు..
- చీపురుపల్లి ఏరియా ఆసుపత్రిలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమానికి శ్రీకారం..
- బాలికల ఆరోగ్య రక్షణపై ప్రభుత్వ కట్టుబాటు..
- ప్రజా సమావేశంలో అభివృద్ధి, సంక్షేమంపై సీఎం కీలక వ్యాఖ్యలు..
- గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలనపై హామీలు..



**విజయనగరం (తెలుగోడు),ఫిబ్రవరి 28 :**

విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గంలోని రావివలస గ్రామం శనివారం ముఖ్యమంత్రి పర్యటనతో సందడిగా మారింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామానికి చేరుకుని ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారుల గడప వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, విధవలు, ఇతర అర్హులైన లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, సామాజిక భద్రత పథకాలు పేదల జీవితాల్లో నమ్మకాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. పింఛన్లు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా కుటుంబాలకు భరోసా అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అవినీతి, మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల చేతికి సహాయం చేరే విధానాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. గ్రామీణ (మిగతా 2లో)

## బాణాసంచా పేలుడు
# విషాదం



- మృతుల కుటుంబాలకు రూ 20లక్షలు..
- నలుగురు అధికారులను తొలగింపు
- బాధితులను పరామర్శించిన సిఎం

**కాకినాడ (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**

బాణసంచా పేలుడు ఘటన రాష్ట్రాన్ని కుదిపేసింది. ఈ ఘటనలో గాయపడిన వారిని పరామర్శించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసుపత్రికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ ఘటన హృదయ విదారకమని, చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 20 మంది మృతి చెందగా, 9 మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఇద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని చెప్పారు. మృతుల్లో 12 మంది అనుసూచిత జాతులకు చెందిన వారు, 9 మంది మహిళలు ఉన్నారని వెల్లడించారు. కూలీ పనికి వెళ్లి పూటగడుపు కోసం శ్రమించిన వారు ఇలాంటి ప్రమాదానికి గురవడం ఎంతో బాధాకరమని అన్నారు.మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం కూడా రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి ఉత్తమ వైద్యసేవలు అందించి పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం (మిగతా 2లో)

## కూటమి సర్కార్‌లో భారీగా వస్తున్న
# పరిశ్రమలు



- బ్లూ జెట్ సంస్థకు ప్రభుత్వం 102.48 ఎకరాల భూమి ...
- రూ. 2,300 కోట్ల వ్యయంతో ఔషధ తయారీ పరిశ్రమ ... శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్...

**అనకాపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**

రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో 'బ్లూ జెట్ హెల్త్ కేర్' ఔషధ తయారీ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. మంత్రి నారా లోకేశ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు శ్రీకారం జరిగిందని తెలిపారు. ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో బ్లూజెట్ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు లోకేశ్. ఈ పరిశ్రమకు ప్రభుత్వం 102.48 ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. మూడు దశల్లో అత్యంత వేగంగా ఫార్మా కంపెనీని నిర్మించనున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. రూ. 2,300 కోట్ల వ్యయంతో ఔషధ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 102.48 ఎకరాల విస్తీర్ణంలో (మిగతా 2లో)

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా
# సాయిప్రసాద్ బాధ్యతలు
### పలువురు ఉద్యోగులు అభినందనలు



**అమరావతి(తెలుగోడు),ఫిబ్రవరి 28 :**

ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లోని పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది.. కొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 1991(మిగతా 2లో)

# ఇరాన్‌పై బాంబుల వర్షం
### దాడిలో టాప్ కంమాండర్‌ను లేపేసామన్న ఇజ్రాయిల్



**న్యూ ఢిల్లీ(తెలుగోడు),ఫిబ్రవరి 28 :**

మిడిల్ ఈస్ట్ లో యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో యుద్ధం ప్రారంభించిన ఇజ్రాయెల్, అమెరికా దళాలు.. ఇరాన్ ఆర్మీ బేస్ క్యాంపులు, (మిగతా 2లో)

## పేలుడు తరవాత
# యజమాని పరార్
### పొలాల మధ్య షెడ్డులో తయారీ కేంద్రం..
### బురదమయంగా ఉండడంతో ఫైరింజన్ల రాక కష్టం



**కాకినాడ(తెలుగోడు),ఫిబ్రవరి 28 :**

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటనపై ఆర్‌డీవో మల్లిబాబు స్పందించారు. పేలుడు ఘటన తర్వాత యజమాని పరారీలో ఉన్నాడని మీడియాకు వివరించారు. ఈ ఘటనలో 15 మందికి (మిగతా 2లో)

## కల్తీ ఘటనలపై కూటమివి
# డైవర్షన్ రాజకీయాలు

- ప్రజారోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం ..
- సోషల్ మీడియా పోస్టులపై టీడీపీ సీఐడీకి ఫిర్యాదు..
- మార్ఫింగ్ సంస్కృతికి ఆద్యుడు చంద్రబాబే ..
- తిరుమల లడ్డూ వివాదంపై మళ్లీ దుమారం..
- తప్పుడు కేసులకు భయపడబోమన్న కారుమూరు వెంకటరెడ్డి...



**తాడేపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**

కల్తీ నెయ్యి, కల్తీ పాలు, కలుషిత నీటి సరఫరా వంటి వరుస ఘటనలతో ప్రభుత్వ వైఫల్యాలు బయటపడుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కారుమూరు వెంకట్రెడ్డి ఆరోపించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ అసమర్థతపై ప్రశ్నలు ఎదుర్కొనే స్థితిలో లేక ప్రతిపక్షంపై కేసులు మోపే ప్రయత్నం జరుగుతోందన్నారు.వైఎస్సార్సీపీ సోషల్ మీడియాలో సీఎం నారా చంద్రబాబు నాయుడుపై మార్ఫింగ్ ఫోటోలు పెట్టారంటూ టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదు చేయడం రాజకీయ డైవర్షన్‌లో భాగమని పేర్కొన్నారు. ఎవరో చేసిన పోస్టులను పార్టీకి ఆపాదిస్తూ సజ్జల రామకృష్ణారెడ్డి, సజ్జల భార్గవ్, జగన్‌లపై ఆరోపణలు చేయడం కట్టుకథలేనని అన్నారు.తప్పుడు ప్రచారం, వ్యక్తిత్వ హననానికి చంద్రబాబే ఆద్యుడని, ఐటీడీపీ పేరిట సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రత్యర్థులపై బురద జల్లే కార్యక్రమం నడుస్తోందని విమర్శించారు. (మిగతా 2లో)

## హెచ్‌పీవీ టీకా జాతీయ కార్యక్రమానికి
# మోదీ శ్రీకారం



- 14 ఏళ్ల బాలికలకు దేశవ్యాప్తంగా ఉచిత టీకా..
- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు కీలక అడుగు..
- రూ.16,686 కోట్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభం..
- 21,863 ప్రభుత్వ ఉద్యోగులకు నియామక పత్రాల పంపిణీ..

**అజ్మీర్ (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**

రాజస్థాన్‌లోని అజ్మీర్ నగరంలో దేశవ్యాప్త హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది తొలిసారిగా రాజస్థాన్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ అజ్మీర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హ్యూమన్ పాపిల్లోమావైరస్ (హెచ్‌పీవీ) టీకా పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ జాతీయ టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతి ఏడాది సుమారు 1.15 కోట్ల మంది 14 ఏళ్ల బాలికలను లక్ష్యంగా చేసుకుని ఈ టీకాలను వేయనున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకా ఉచితంగా అందుబాటులో ఉండనుంది.అజ్మీర్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో రూ.16,686 కోట్లకు పైగా విలువైన పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో రూ.8,554 కోట్లతో 34 ప్రాజెక్టులను చేపట్టనున్నారు. అదేవిధంగా రూ.8,132 కోట్ల విలువైన తొమ్మిది జాతీయ రహదారి, ఇంధన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి మరింత ఊతమిస్తామని ప్రధాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాజస్థాన్‌లో ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన దాదాపు (మిగతా 2లో)

## పేలుడు ఘటనపై
# మంత్రులు దిగ్భ్రాంతి
### బాధితులకు అండగా ఉంటామని ప్రకటన..
### వైద్యసేవలను అందుబాటులో ఉంచాలన్న సత్యకుమార్

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**

కాకినాడలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై పలువురు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారికి నివాళు లర్పించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలువురు మృత్యువాతపడటం మాటలకందని విషాదమన్నారు. మృతులకు నివాళు లర్పించారు మంత్రి. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటనపై (మిగతా 2లో)

# సంక్షేమ పథకాలే భరోసా




(మొదటి పేజీ (తరువాయి)

ప్రాంతాల్లో వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇంటి వద్దనే పంపిణీ విధానం చేపట్టినట్టు చెప్పారు.జిల్లా వ్యాప్తంగా ఈ నెలలో 2 లక్షల 69 వేల 748 మందికి రూ.114.83 కోట్ల పింఛన్లు పంపిణీ చేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 62.76 లక్షల అర్హులను గుర్తించి రూ.2,725 కోట్లను కేటాయించగా, అందులో ఇప్పటివరకు 51.86 లక్షల మందికి పింఛన్లు అందజేసినట్టు పేర్కొన్నారు. మిగిలిన వారికి కూడా త్వరితగతిన పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు.పింఛన్ల పంపిణీ అనంతరం చీపురుపల్లి ఏరియా ఆసుపత్రిలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. బాలికల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ టీకా అత్యంత కీలకమని, ఆరోగ్య రంగంలో రాష్ట్రాన్ని ముందంజలో నిలబెట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం నిర్వహించిన ప్రజా సమావేశంలో అభివృద్ధి, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై ముఖ్యమంత్రి విస్తృతంగా మాట్లాడారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్యా సదుపాయాల మెరుగుదలపై ప్రభుత్వం దృష్టి సారించినట్టు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు మద్దతు, మహిళా సాధికారత ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వినిపించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, సంక్షేమం సమతుల్యంగా కొనసాగుతాయని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# బాణాసంచా పేలుడు విషాదం

(మొదటి పేజీ (తరువాయి)

ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని చెప్పారు. చిన్న పిల్లలు చదువుకుంటున్నట్లయితే వారికి వసతి గల పాఠశాలల్లో విద్య అందిస్తామని, ఇళ్లు లేని బాధిత కుటుంబాలకు గృహాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మృతి చెందిన వారిని తిరిగి తీసుకురాలేమని, కానీ వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని స్పష్టం చేశారు.స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాయ విభాగాధికారి, ఉప పోలీసు అధికారి, జిల్లా కార్మిక శాఖాధికారి, అగ్నిమాపక శాఖాధికారిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. దర్యాప్తు అనంతరం మరింత బాధ్యత వహించాల్సిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు విచ్చలవిడితనానికి అలవాటు పడి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని, అలాంటి వారిపై అరెస్టు చేసి కఠిన న్యాయ చర్యలు చేపడతామని తెలిపారు. అవసరమైతే వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని బాధితులకు అందించే చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు.విస్ఫోటక పదార్థాలు ఉన్న ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించలేదని, అనుమతులు ఉన్నప్పటికీ భద్రతా ప్రమాణాలు అమలు కాలేదని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. జిల్లాలో ఎన్ని బాణాసంచా కేంద్రాలు ఉన్నాయో పూర్తి వివరాలు సేకరిస్తామని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాలు సరిపోవడం లేదని భావించి మరింత కఠినంగా అనుమతుల ప్రక్రియను అమలు చేస్తామని చెప్పారు. బాణాసంచా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి నియంత్రణ గదులకు అనుసంధానం చేస్తామని వెల్లడించారు.ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యతను నిర్ధారిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# డైవర్షన్ రాజకీయాలు

(మొదటి పేజీ (తరువాయి)

తిరుమల లడ్డూ ప్రసాదంపై జంతు కొవ్వు కలిసిందని చేసిన ప్రచారం అసత్యమని దర్యాప్తులో తేలినా క్షమాపణ చెప్పలేదన్నారు. పవిత్రమైన లడ్డూకి ఏఐ వీడియోలు రూపొందించి అధికార ఖాతాల్లో పోస్టు చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని అన్నారు.ఇందాపూర్ డెయిరీ ముసుగులో హెరిటేజ్ డెయిరీకి టీటీడీ నిధులు మళ్లించారనే ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయని, ఈ అంశంపై సమాధానం చెప్పే ధైర్యం కూటమి నాయకులకు లేదన్నారు. కల్తీ పాలు, కలుషిత నీటితో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.తప్పుడు కేసులు, బెదిరింపులతో వైఎస్సార్సీపీని అణచలేరని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని కారుమూరు వెంకట్రెడ్డి స్పష్టం చేశారు.

# అజ్మీర్‌లో హెచ్‌పీవీ టీకా జాతీయ కార్యక్రమానికి మోదీ శ్రీకారం

(మొదటి పేజీ (తరువాయి)

21,863 మంది యువ అభ్యర్థులకు ప్రధాని మోదీ నియామక లేఖలను అందజేశారు. రెవెన్యూ శాఖలో పట్వారీలు, కాంట్రాక్ట్ అకౌంటింగ్ అసిస్టెంట్లు, పశువుల సహాయకులు, చీఫ్ హెల్త్ ఆఫీసర్లు, పబ్లిక్ హెల్త్ కేర్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సింగ్ ఇన్‌ఛార్జ్‌లు తదితర ఆరోగ్య సంరక్షణ, పరిపాలనా విభాగాలకు చెందిన అభ్యర్థులు ఈ నియామక పత్రాలను పొందారు. కార్యక్రమంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, గవర్నర్ హరిభౌ కిసన్ రావు బాగ్డే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మదన్ రాథోడ్తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం పూర్తి మద్దతు అందిస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు.

## ఇరాన్‌పై యుద్ధంతో
# క్రూడ్ ఆయిల్ కొరత
## ధరలు భారీగా పెరిగే అవకాశం



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
:ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముదురుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సెగలు రేగుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా పరుగులు తీయడం ప్రారంభించాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లోనే బ్రెంట్ క్రూడ్ ధర 2? మేర పెరిగి, బ్యారెల్‌కు 72.48 డాలర్ల వద్ద స్థిరపడింది. యుద్ధం గనుక మరిన్ని రోజులు కొనసాగితే.. ఈ ధర బ్యారెల్‌కు 80 డాలర్ల మార్కును దాటుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దిగుమతులపై ఆధారపడిన భారతదేశంలోని సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టేలా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు కారణం కానుంది. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ఇరాన్ ఉత్తరాన.. ఒమన్, యూఏఈ, దక్షిణాన ఉన్న ఈ సన్నని సముద్ర మార్గం ప్రపంచ చమురు సరఫరాకు గుండెకాయ లాంటిది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే క్రూడ్, ఒఔఉలో దాదాపు 20 నుంచి 30 శాతం ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఒకవేళ ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఇరాన్ ఈ జలసంధిని దిగ్బంధిస్తే.. ప్రపంచ ఇంధన మార్కెట్ కుప్పకూలే ప్రమాదం ఉంది. రోజుకు దాదాపు 2 కోట్ల బ్యారెళ్ల చమురు ఈ మార్గం ద్వారానే సరఫరా అవుతుండటంతో.. సప్లై చైన్ తెగిపోయి పెట్రో ధరలు ఆకాశాన్ని తాకడం ఖాయం. భారత్ విషయానికి వస్తే.. మన దేశానికి అవసరమైన క్రూడ్ లో దాదాపు 60-70 శాతం పశ్చిమ ఆసియా దేశాల నుండే వస్తోంది. ప్రస్తుతం భారత్ ఇరాన్ నుంచి నేరుగా చమురు దిగుమతి చేసుకోకపోయినప్పటికీ.. సౌదీ అరేబియా నుంచి 13-17?, ఇరాక్ నుంచి 24?, యూఏఈ వంటి దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ దేశాలన్నీ చమురు రవాణాకు హోర్ముజ్ జలసంధినే వాడుతుంటాయి. ఈ నేపథ్యంలో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంటే.. రవాణా ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరిగి దేశీయంగా పెట్రోల్, డీజిల్ లీటరు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు, ఇంధన ధరల పెంపు నిత్యావసర వస్తువుల రేట్లను భారీగా పెంచేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అమెరికా తన క్షిపణి దాడులను ఇరాన్ సైనిక స్థావరాలకే పరిమితం చేసినప్పటికీ.. ఇరాన్ గనుక ఆర్థికపరమైన ఒత్తిడి తెచ్చేందుకు చమురు సరఫరాను అడ్డుకుంటే పరిస్థితి చేయిదాటిపోతుంది. దాదాపు 500 బిలియన్ డాలర్ల విలువైన క్రూడ్ ట్రేడ్ ఈ చిన్న సముద్ర మార్గంపైనే ఆధారపడి ఉంది. ఇరాన్ తన సైనిక బలగాలను హోర్ముజ్ ప్రాంతంలో మోహరించడం అంతర్జాతీయ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. చమురు ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక నష్టాన్ని తగ్గించేందుకు భారత్ వంటి దేశాలు వ్యూహాత్మక చమురు నిల్వలను సిద్ధం చేసుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. ఈ ఉద్రిక్తతలు ఎన్ని రోజుల్లో తగ్గుతాయనే అంశంపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ వాహనదారులు కూడా రేట్లు పెరగటానికి ముందే ఫుల్ ట్యాంక్ చేయించుకుంటే మంచిదని భావిస్తున్నారు.

# శ్రీవారి ముడుపు పథకం ప్రారంభం

## విద్య, భద్రత, భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం
## రూ.120 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో వంటశాల
## టీటీడీపై అసత్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు

**తిరుమల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
టీటీడీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.5,456.26 కోట్ల బ్జడెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎం.రవిచంద్రతో కలసి శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టీటీడీ బోర్డు సబ్ కమిటీ సిఫార్సుల మేరకు టీటీడీ చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించేందుకు గాను రూ.118.89 కోట్లు కేటాయింపు చేశారు.. ఇందులో భాగంగా డిజిటల్ క్లాస్ రూములు, అదనపు హాస్టల్ బ్లాకులు, వంట గదుల ఆధునీకరణ, ఇతర మౌలిక సదుపాయాలు వంటి సమూలమైన మార్పులను తీసుకొచ్చేందుకు ఆమోదం ఇచ్చింది. భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవారికి ముడుపులు అందించే దాతల సౌకర్యార్థం 'శ్రీవారి ముడుపు పత్రం పథకం' ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం భక్తులు మొక్కుల రూపంలో శ్రీవారి హుండీలో కానుకలు వేస్తున్నారు. ఇందుకు బదులుగా భక్తులు తిరుమలలో ఏర్పాటు చేసే కౌంటర్లలో చెల్లింపులు చేస్తే అందుకు తగిన ముడుపు పత్రాలు అందజేస్తారు. వాటిని నేరుగా శ్రీవారి హుండీలో వేయవచ్చు. తద్వారా భక్తులు నగదు, నాణెలు తీసుకువచ్చేందుకు ఉన్న ఇబ్బందులు తొలగుతాయి. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో అన్న ప్రసాద భవనం, ఆధునిక వంటశాలను అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించేందుకు రిలయన్స్ సంస్థ రూ.100 కోట్ల నుండి రూ.120 కోట్లు విరాళం అందించేందుకు ముందుకు రావడంతో పనులు ప్రారంభించేందుకు ఆమోదం ఇచ్చారు. ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం ఏర్పాటుకు గాను డ్రై ఐల్యాండ్ నిర్మించేందుకు నిర్ణయం. అందుకుగాను రూ.20.17 కోట్లతో పనులకు ఆమోదం. కోయంబత్తూర్, గువహటి, బెలగావి, అదేవిధంగా పాట్నా వద్ద మోకామ నగరంలో శ్రీవారి ఆలయాల నిర్మాణాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు టీటీడీకి కేటాయించిన భూమిని తీసుకునేందుకు ఆమోదం. వకుళమాత ఆలయంలో అక్షర గోవిందం పేరుతో అక్షరాభాస్య కార్యక్రమం ప్రారంభించాలని నిర్ణయం. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసే దాదాపు 70 వేల మంది భక్తులకు ఈ ఏడాది అదనంగా రూ.50 విలువ చేసే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందించాలని నిర్ణయించాం. తిరుమల, తిరుపతిలోని టీటీడీ గోశాలలు, పలమనేరు లోని శ్రీవేంకటేశ్వర ఇంక్యూబేషన్ సెంటర్ లలో రూ.11.28 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం. టీటీడీ ఆలయాల్లో పరిచారకులుగా పని చేస్తున్న 51 మందికి అర్చకులుగా పదోన్నతి కల్పించేందుకు గాను ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం. పార్వతీపురం మన్యం జిల్లాలో శ్రీ వేంకటేశ్వర దివ్య క్షేత్రం నిర్మాణానికి రూ.14.25 కోట్లు కేటాయింపు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం చుట్టూ సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు ఆమోదం.

# 18మంది సజీవ దహనం

(మొదటి పేజీ (తరువాయి)

మృతిచెందడంతో అనేక కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించే అవకాశముందని సమాచారం.ఈ ఘటనపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు నివేదికలు కోరినట్లు తెలుస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కూటమి సర్కార్‌లో భారీగా పరిశ్రమలు

(మొదటి పేజీ (తరువాయి)

నిర్మాణం జరుగుతుంది. మూడు దశల్లో అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 1,750 మందికి బ్లూ జెట్ పరిశ్రమ ఉద్యోగాలను కల్పించనుంది.కేంద్రంలో నరేంద్ర మోదీ... ఏపీలో చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా అన్నారు. ఆ సంస్థ ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియట్లు, కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకు రూ.2,300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 1,750 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏపీకి బ్లూజెట్ సంస్థ రావడం శుభసూచికం. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు కాదు.. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు నడుస్తోంది. నమో అంటే నరేంద్ర మోదీ అని అందరికీ తెలుసు. ఏపీలో నమో అంటే.. నాయుడు, మోదీ అని అంటారని లోకేశ్ పేర్కొన్నారు.

# సాయిప్రసాద్ బాధ్యతలు

(మొదటి పేజీ (తరువాయి)

ఐఏఎస్ బ్యాచ్ అధికారి సాయి ప్రసాద్ ఉమ్మడి ఏపీలోనే కాకుండా విభజిత ఎపి రాష్ట్రంలోనూ కీలక పదవులు నిర్వహించారు. జి.సాయి ప్రసాద్ స్వస్థలం.. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని మట్టిగుంట గ్రామం. రాష్ట్రంలో వివిధ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన ఆయన.. 2024 జూన్ నుంచి జలవనరుల శాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలను కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019 నుంచి 2014 మధ్య కాలంలో ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబర్ 29న ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.

# ఇరాన్‌పై బాంబుల వర్షం

(మొదటి పేజీ (తరువాయి)

కీలక నేతల ఇండ్లే లక్ష్యంగా దాడులకు దిగాయి. హోరాహోరీగా సాగుతున్న యుద్ధంలో ఇరాన్ టాప్ కమాండర్ ను లేపేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. శనివారం ఇజ్రాయెల్ దాడిలో.. ఇస్లామిక్ రివొల్యూషనరీ గార్డ్ కాప్స్ కమాండర్ మొహమ్మద్ పక్‌పోర్ చనిపోయినట్లు ఇజ్రాయెల్ అధికారిక మీడియా ప్రకటించింది. ఇరాన్ అత్యంత శక్తివంతుల్లో ఒకరైన పక్పోర్.. కమాండర్ గా నియమితులై 260 రోజులైనట్లు పేర్కొంది. అయితే ఇరాన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ 2025లో అప్పటి కమాండర్ హుస్సేన్ సలామిని తొలగించిన తర్వాత, పాక్‌పూర్‌ను మేజర్ జనరల్ హోదాకు ప్రమోట్ చేశాడు. తమపై దాడికి ప్రయత్నిస్తే వెంటనే ప్రతిస్పందిస్తామని గత నెలలోనే, పక్పూర్ ఇజ్రాయెల్ , అమెరికాలను హెచ్చరించాడు. మేం సిద్దంగా ఉన్నాం.. ట్రిగ్గర్‌పై వేలు పెట్టి రెడీ ఉంచాం..

# పేలుడు తర్వాత యజమాని పరార్

(మొదటి పేజీ (తరువాయి)

గాయాలయ్యాయని అందులో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. ఈ పరిశ్రమకు ఈ ఏడాది మార్చి 31 వరకు లైసెన్స్ ఉందని, మరోవైపు కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో వేట్లపాలెం వాసి కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె. శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు. పొలాల్లో 6 షెడ్లు వేసి బాణసంచా తయారుచేస్తున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పేలుడుకు ముందు కొందరు కార్మికులు భోజనం కోసం బయటకు వెళ్లారు. దీంతో వారు ప్రాణాలు దక్కించుకున్నారు. పేలుడు శబ్దానికి వేట్లపాలెం గ్రామంలో ఇళ్ల అద్దాలు పగిలిపోయాయి. వేట్లపాలెం బాణసంచా కేంద్రంలో పేలుడు ఘటన ప్రతి ఒక్కరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రమాద తీవ్రత పెరగడానికి అక్కడి పరిస్థితులే కారణమని స్థానికులు చెబుతున్నారు. అతి తీవ్రస్థాయిలో విస్ఫోటనం జరగడం, రెండు గంటలపాటు పేలుళ్లు కొనసాగడంతో స్థానికులు కూడా అక్కడికి చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. చివరికి ధైర్యం చేసి కొందరు స్థానికులు పేలుడు సంభవించే ప్రాంతానికి చేరుకునే సరికే చాలా మంది అగ్నికి ఆహుతయ్యారు. శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. బాణసంచా తయారీ కేంద్రం పొలాల మధ్య ఉండటంతో అక్కడికి ఫైరిరజన్, అంబులెన్స్ వెళ్లే మార్గం కూడా లేదు. వరిపొలాలు బురద మయంగా ఉండటం వల్ల వాహనాలు వెళ్లలేని పరిస్థితి తలెత్తింది. ఫలితంగా చాలా సేపటి వరకు పేలుళ్లు కొనసాగాయి. ఘటనాస్థలి వద్ద పరిస్థితి భీతావహంగా మారింది. మంటల్లో కాలిపోయి, తీవ్రంగా గాయపడిన బాధితులను అతికష్టం మీద ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు చికిత్స పొందుతున్నారు.

# పేలుడు ఘటనపై మంత్రులు దిగ్భ్రాంతి

(మొదటి పేజీ (తరువాయి)

మంత్రి సత్య కుమార్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్యశాఖ సెక్రటరీ, డీఎంఈ, డీఎంహెచ్‌ఓలకు ఆదేశాలు జారీ చేశారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని సంఘటనా స్థలానికి వెంటనే పంపాలని.. అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. కార్మికుల మృతి వార్తపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఘటనా స్థలిలో సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రమాదకర యూనిట్లలో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ప్రత్యేక భద్రతలు, తనిఖీలు నిర్వహించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు.

ఘోర ప్రమాదంపై ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఘటనా స్థలానికి వైద్యులను పంపించి తక్షణ వైద్య సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు. పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కార్మికుల మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి హుటాహుటిన వేట్లపాలెంలో పేలుడు ఘటన స్థలానికి హోంమంత్రి
వెళ్లారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు హోం మంత్రి అనిత ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు.

# ఆకట్టుకున్న జాతీయ సైన్స్ డే... అలరించిన స్కూల్ డే

## విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్, గణితం, సోషియల్ శాస్త్రీయ నమూనాలు.. అభినందించిన డిఈఓ కిష్టప్ప ... తిలకించిన ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 28:**
శ్రీ సత్యసాయి జిల్లా, నల్లమాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం విజ్ఞానోత్సవంగా మారింది. శాస్త్ర విజ్ఞానంతో పాటు గణితం, తెలుగు భాషా ప్రాముఖ్యతను చాటి చెప్పే ప్రదర్శనలు ఒకే వేదికపై కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాలలోని గదులన్నీ విద్యార్థుల సృజనాత్మకతతో కళకళలాడాయి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డేను నిర్వహించడం ఆనవాయితీ. భారత శాస్త్రవేత్త సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న కనుగొన్న రామన్ ప్రభావం స్మారకార్థం సైన్స్‌డేను జరుపుకుంటారు. శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం, పరిశోధనల పట్ల ఆసక్తి కలిగించడం, విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని ప్రోత్సహించడం సైన్స్ డే ప్రధాన ఉద్దేశాలు. జిల్లా విద్యాధికారి కిష్టప్ప, మండల విద్యాధికారులు వేమనారాయణ, సురేష్ బాబు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు హాజరై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన పలు నమూనాల ప్రదర్శనలు ఆసక్తిగా తిలకించారు. జీవవైవిధ్యం పరిరక్షణపై రూపొందించిన ప్రత్యేక నమూనాల్లో ప్రకృతి సమతౌల్యం, అడవులు, జంతువులు, మనుషుల మధ్య పరస్పర సంబంధాన్ని స్పష్టంగా వివరించారు. సాలిడ్ రైన్ టెక్నాలజీ ద్వారా వర్షపు నీటిని నిల్వచేసే విధానాలు, భూగర్భజలాల పెంపుదల పద్ధతులను చూపించారు. ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ విధానంలో పంటల సాగు, పశు పోషణ, కోళ్ల పెంపకం, చేపల పెంపకం వంటి అంశాలను అనుసంధానం చేస్తే రైతులకు లాభాలు ఎలా పెరుగుతాయో వివరించారు. ఇంధన పొదుపు, సౌరశక్తి వినియోగం వంటి ప్రాజెక్టులు విద్యార్థుల్లో శక్తి సంరక్షణపై అవగాహన పెంచాయి. అగ్నిపర్వత విస్ఫోటనం నమూనాలో భూమి అంతర్భాగ నిర్మాణం, మాగ్మా ఉపరితలానికి వచ్చే ప్రక్రియను చూపించారు. రాష్ట్ర రాజధానులను సులభంగా గుర్తించే చార్ట్‌లు, నదుల అనుసంధానం నమూనాలు భౌగోళిక అవగాహన పెంచాయి. త్రికోణమితి సూత్రాల ప్రాయోగిక వినియోగాన్ని కొలతల ద్వారా వివరించారు. వివిధ రకాల మట్టిలో పంటలు పండే విధానం, భూకంపాలను గుర్తించే నమూనాలో సైస్మోగ్రాఫ్ పనితీరు, ధ్వని పరావర్తన నియమాల ప్రదర్శనలు శాస్త్రీయ దృక్పథాన్ని బలోపేతం చేశాయి. హైడ్రో పవర్, విద్యుత్ వలయాలు,


సైన్స్ ఫేర్‌ను ప్రారంభిస్తున్న డిఈవో కిష్టప్ప

హైడ్రాలిక్ యంత్రాల పనితీరు వంటి నమూనాలు విజ్ఞానాన్ని సులభంగా అర్థమయ్యేలా చేశాయి. డీఎన్‌ఏ నమూనాలు, కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా జీవశాస్త్ర అంశాలను వివరించగా, ఎకో ఫ్రెండ్లీ నర్సరీ, ట్రాఫిక్ సిగ్నల్స్ నమూనాలు సామాజిక బాధ్యతను ప్రతిబింబించాయి. కోళ్ల పెంపకం, చేపల పెంపకం నమూనాలు గ్రామీణ ఉపాధి అవకాశాలను చాటిచెప్పాయి. లోతు ప్రాంతం నుంచి ఎత్తు ప్రాంతానికి నీటిని తరలించే విధానాన్ని ప్రాయోగికంగా చూపించి వ్యవసాయ అవసరాల ప్రాముఖ్యతను వివరించారు.

ఇక తెలుగు భాష ప్రాముఖ్యతను ప్రతిబింబించే విధంగా పాఠశాల గదుల్లో ప్రముఖ కవులు, రచయితల చిత్రాలతో కూడిన చార్ట్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగులో అలంకారాలు వంటి విషయాలను సులభంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. ఆకట్టుకునే నీతి వాక్యాలు, సూక్తులను గోడలపై అంటించడం సందర్శకులను ఆకర్షించింది. అదేవిధంగా విద్యార్థులు తమ చేతులతో తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వస్తువులు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. పేపర్ క్రాఫ్ట్ ద్వారా తయారు చేసిన పుష్పాల నమూనాలు, పునర్వినియోగ పదార్థాలతో రూపొందించిన అలంకార వస్తువులు, పర్యావరణ పరిరక్షణ సందేశాలను ప్రతిబింబించే పోస్టర్లు ప్రత్యేకంగా నిలిచాయి. కార్డ్‌బోర్డ్‌తో నిర్మించిన సూక్ష్మ గృహ నమూనాలు, మట్టితో మలచిన ప్రకృతి దృశ్యాలు విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పాయి. కొందరు విద్యార్థులు రంగురంగుల చార్ట్‌లపై విజ్ఞాన సూక్తులను కళాత్మకంగా


వివిధ నమూనాలను పరిశీలిస్తున్న డీఈవో

రాసి ప్రదర్శించడం సందర్శకులను ఆకట్టుకుంది. జాతీయ సైన్స్ డే వేడుకలు విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథం, భాషా ప్రావీణ్యం, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించే వేదికకు నిలువెత్తు సాక్ష్యంలా నిలిచాయి. అనంతరం స్కూల్ డే కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విదార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, సందేశాత్మక నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సురేష్ బాబు, అల్లిపీరా, జయశంకర్, మనోహర్, మధుసూధన్ రెడ్డి, అనురాధ, రాధిక, పద్మావతి, నాగరత్న, అనంతలక్ష్మి, రవికుమార్, గోపాల్, బాబయ్య, నరసింహరావ్, తదితర సిబ్బంది గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# బాబు రాజేంద్రప్రసాద్ 63వ వర్ధంతి జాతీయ విజ్ఞాన దినోత్సవం

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
గుత్తి పెన్షనర్ల భవనంలో శనివారం బాబు రాజేంద్రప్రసాద్ వర్ధంతి, భారత జాతీయ విజ్ఞాన దినోత్సవం వైస్ ప్రెసిడెంట్ షైక్షావళి,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ రెండుసార్లు భారత రాష్ట్రపతి పదవి అలంకరించిన ఏకైక వ్యక్తి బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. పాట్నా కళాశాలలో 1906లో బీహారీ స్టూడెంట్స్ కాన్ఫరెన్స్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారన్నారు. 1931లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం ,1941లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారన్నారు.
సర్ సి.వి.రామన్ జీవితంలో మరో మైలురాయి అయిన రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం వెలుగులోకి వచ్చిన ఈరోజును జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఒక ప్రయోగం కోసం 200 రూపాయలు కూడా ఖర్చు అవ్వని పరికరాలతో నిరూపన జరిగిందని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ షైక్షా వళి,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, నారాయణరెడ్డి, దేవదాస్,లక్ష్మి నారాయణ రెడ్డి, గోవిందప్ప, ఫక్రుద్దీన్, విజయ భాస్కర్ రెడ్డి,డేనియల్, శామ్యూల్, నరసింహులు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.


రాజేంద్రప్రసాద్ వర్ధంతిలో పాల్గొన్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

# చెన్నకేశవ స్వామి ఆలయం హుండీ లెక్కింపు

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
యాడికి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి హుండీ లెక్కింపు యాడికి దేవాదాయ శాఖ అధికారి దుర్గాప్రసాద్. తాడిపత్రి దేవాదాయ శాఖ ఎం వి సుబ్రమణ్యం పర్యవేక్షణలో ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో 1,91,465 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో దుర్గాప్రసాద్. సుబ్రమణ్యములు తెలిపారు. ప్రతి సంవత్సరం చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ముందర స్వామివారి హుండీ లెక్కింపుని ర్వహిస్తారు. అందులో భాగంగా శనివారం స్వామివారి హుండీ లెక్కింపు నిర్వహించగా 1, లక్ష 91 వేల ,465 రూపాయలు వచ్చింది అయితే గత సంవత్సరం హుండీ లెక్కింపు 1, లక్ష 55, వేల 210 రూపాయలు వచ్చింది. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి దాదాపు 36.వేల 255 రూపాయలు ఆలయానికి హుండీ లెక్కింపు ఆదాయం పెరిగినది అని ఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఈవో దుర్గాప్రసాద్. తాడపత్రి ఈవో సుబ్రమణ్యం ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణ శర్మ స్వామి. ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్. బండారు బాల. చిదంబరం . సుబ్రమణ్యం. విక్రమ్. తదితరు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


యాడికి లోని శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం హుండీ లెక్కిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు కమిటీ సభ్యులు .

# ఘనంగా సర్ సివి రామన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ కళాశాల వార్షికోత్సవం

### విద్యార్థి చాంద్ హఫీజ్ నవాజ్‌కు ప్రత్యేక ప్రశంసలు..

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
స్థానిక అనంతపురం రహదారిలోని సర్ సివి రామన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రముఖ శాస్త్రవేత్త సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకుని కళాశాల చైర్మన్ భాస్కర్ రెడ్డి సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఇందూధర్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 24న అనంతపురంలో జరిగిన వికాసిత్ భారత్ బిల్డథాన్ కార్యక్రమంలో కళాశాలకు చెందిన విద్యార్థి చాంద్ హఫీజ్ నవాజ్ వినూత్న ఆలోచనతో అద్భుతమైన ప్రెజెంటేషన్ ఇచ్చాడని పేర్కొన్నారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ బిల్డథాన్ ఓరియంటేషన్ కార్యక్రమంలో చాంద్ హఫీజ్ నవాజ్ ఇచ్చిన ప్రెజెంటేషన్‌ను జిల్లా సైన్స్ అధికారి బాల మురళీకృష్ణ అభినందించారని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌కు సంబంధించిన వెబ్ పోర్టల్ అభివృద్ధి, ఆండ్రాయిడ్ అప్లికేషన్ రూపకల్పన, సైన్స్ ఎగ్జిబిట్స్‌కు క్యూఆర్ కోడ్‌ల అనుసంధానం వంటి మూడు ప్రధాన ప్రాజెక్టులను చాంద్ హఫీజ్ నవాజ్‌కు జిల్లా సైన్స్ అధికారి అప్పగించారని వెల్లడించారు. విద్యార్థులు చాంద్ హఫీజ్ నవాజ్‌ను స్ఫూర్తిగా తీసుకుని వినూత్న ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని కళాశాల యాజమాన్యం పిలుపునిచ్చింది. క్రీడల నందు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. వార్షికోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఓడిలు రామిరెడ్డి, అమరనాథ్ రెడ్డి, రవికిరణ్, నాగేంద్ర, అశోక్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ భాస్కర్ రెడ్డి.


విద్యార్థి చాంద్ హఫీజ్ నవాజ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న కళాశాల చైర్మన్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందుధర్ రెడ్డి


60 సంవత్సరాలు దాటినా కర్ర సాము పోటీలో తగ్గేదే లేదు అంటూ కర్ర తిప్పుతున్న దృశ్యం

# యాడికిలో ఉల్లాసంగా కర్ర సాము పోటీలు

### విజేతగా నిలిచిన శివ కుమార్ ..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
యాడికి మండల కేంద్రంలో వెలసిన శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం జెసి ఫ్యామిలీ గ్రామ పెద్దలు, భక్తాదులు ఆధ్వర్యంలో ఆలయం ప్రాంగణం నందు ఉల్లాసంగా కర్ర సాము పోటీలు ఘనంగా నిర్వహించారు . ఈ పోటీలలో విజేతగా నిలిచిన శివ కుమార్ కు మొదటి బహుమతి ని దాతలు టీడీపీ నాయకులు వీరా రెడ్డి పల్లి ఉప సర్పంచ్ జల్లా గంగిరెడ్డి 10 వేల రూపాయలు మొదటి బహుమతిగా అందజేశారు. రెండవ బహుమతి విజేతగా నిలిచిన


కర్ర సాము పోటీలో విజేతగా శివకుమార్‌కు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం


యోగా గురువు గరిడి శివన్నకు సన్మానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నాగార్జునకు టిడిపి నాయకులు కడ్డీల నాగేంద్ర. ముత్యాలు 6.000 రూపాయలు అందజే:ఇరు. మూడో బహుమతి విజేతగా నిలిచిన శ్రీకర్ కు దాత లు జనసేన కార్యదర్శులు తప్పు వెంకటేష్. మధు ఆచారి కలసి 4వేల రూపాయలు అందజేయడం జరిగినది. బహుమతులు అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సత్కరించారు. న్యాయ నిర్ణేతలు యోగా గురువు గరిడి శివన్న గారిని జనార్ధన్ నాయుడుగారిని సన్మానించారు..అలాగే వయసులో 60 సంవత్సరాల పైబడినా కూడా యువకుల్లా కరసాము చేసిన ఎరుకల నారాయణ,వెంకటేష్,కమలపాడు గ్రామానికి చెందిన శేఖర్, రామన్న గుడిసెలుకు చెందిన బాలరంగడు గారిని కమిటీ సభ్యులు సన్మానించారు.


మనిషి పైకెక్కి కర్రె తిప్పుతున్న యువకుడు. ఒంటి కాలు ఒంటి చేతితో భూమిపై పెట్టి కర్ర తిప్పుతున్న దృశ్యం

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
గుత్తి మండల పరిధిలోని చెట్నేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం సర్ సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి రవి నాయక్, కౌన్సిలర్ రూతమ్మ తల్లిదండ్రులు పాల్గొన్నారు. సైన్స్ ఉపాధ్యాయుడు శామ్యూల్ ప్రతాప్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు అశ్వర్థరెడ్డి దాదాపు 150 వరకు ప్రాజెక్టులు విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకరించారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రాజెక్టు ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు దేశ నాగరాజ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు పద్మజ వెంకటరమణ, చాంద్ బాషా, మాదన్న ,రాజకుమారి రమాదేవి ఇందిరా తదితరులు పాల్గొన్నారు



చెట్నేపల్లి జిల్లా పరిషత్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది




చెట్నేపల్లి జిల్లా పరిషత్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

# అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్న ఎన్డీఏ ప్రభుత్వం

### ఉద్యోగులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ .. టిడిపి నేతలు పూల నాగరాజు, వెంకటశివుడుయాదవ్, గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేరుస్తూ అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకెళ్తోందని , అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని టిడిపి జిల్లా అద్యక్షులు పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మెన్, వెంకటశివుడుయాదవ్, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని 4వ వార్డులో సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులతో కలిసి ఆపార్టీ జిల్లా అద్యక్షులు పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మెన్, వెంకటశివుడుయాదవ్, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక భద్రతే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం పెన్షన్ల పంపిణీని ఎన్డీఏ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా


ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు


టిడిపి నేతలను గజమాలతో సత్కరిస్తున్న యువనేత రవి

చేపడుతోందని ప్రతినెల రాష్ట్రంలోని ఏదో ఒక గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు పెన్షన్ల పంపిణీకి హాజరవుతుండటమే అందుకు నిదర్శనం అని తెలిపారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు రాష్ట్రానికి మార్గదర్శకులు అని కొనియాడారు. అంతకుముందు టిడిపి యువనేత రవి పెద్దఎత్తున బాణాసంచాను పేలుస్తూ వారందరినీ గజమాలతో సత్కరిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరీ, పామిడి క్లష్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్ పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన్, రూరల్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులునాయక్, గుత్తి మార్కెటుయార్డు మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరీ, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌసుపీర, నాయకులు రాజేష్ నాయక్, కరూరు శివశంకర్, ఓబుళాపురం వెంకటేష్, గదిలింగగౌడ్, వడ్డే ఆనంద్, సుదర్శన్, పల్లె శ్రీనివాసులు, దాసరి నిరంజన్, రంగస్వామి, పి.కొండాపురం రాజు, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, పట్టణ కన్వీనర్ పఠాన్ ఖలంధర్, బాబా ఫక్రుద్దీన్, సచివాలయ, గ్రామపంచాయతీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ

### కౌన్సిలర్ విజయ్ కుమార్ ..

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మార్చి ఒకటో తారీఖున ఇవ్వాల్సిన పింఛన్లు, ఒకటో తారీకు ఆదివారం గనుక ముందుగానే ఫిబ్రవరి 28వ తారీఖునే పంపిణీ చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ 33వ వార్డు కౌన్సిలర్ విజయ్ కుమార్ తెలిపారు. శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని నందలపాడులో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, పింఛన్లు సచివాలయ సిబ్బందితో కలిసి కౌన్సిలర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పింఛన్లను పంపిణీ చేశారు. ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని లబ్ధిదారులు పేర్కొన్నారు. నందలపాడు లో మొత్తం 313 పెన్షన్లు ఉండగా, దానిలో వృద్ధాప్య వితంతు పెన్షన్‌లు 242, 15000 రూపాయల ప్రకారం నలుగురు డిఎంహెచ్‌ఓ పెన్షన్లు, 48 వికలాంగుల పెన్షన్లు, మొత్తంగా రూ. 14,18,500 వారి ఇంటి వద్దకు సచివాల సిబ్బందితో కౌన్సిలర్ విజయ్ కుమార్ కలిసి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ షబ్నం, సిబ్బంది రామయ్య, కవిత, ఇజ్రాయిల్, రామాంజినేయులు, చంద్రమౌళి పాల్గొన్నారు.


పింఛన్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ విజయ్ కుమార్

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి నేతలు, అధికారులుతో కలిసి పంపిణీ చేశారు. శనివారం వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, డయాలసిస్ రోగులకు ఇంటి వద్దకే పెన్షన్లు అందజేశారు. వృద్ధులకు కుటుంబం పై ఆధారపడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాజంలో గౌరవంగా జీవించేందుకు ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టారన్నారు. ప్రతినెల వందల కోట్ల రూపాయలను విడుదల చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మునస్వామి, నారాయణ చారి, వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామ్మూర్తి ,చిన్నకృష్ణ, చలపతి, కృష్ణా నాయక్, విశ్వనాథ్, నందా రెడ్డి ,రవి రెడ్డి, మహమ్మద్ రఫీ, జయశంకర్, వెంకటాచలం, చంద్రశేఖర్ రెడ్డి, శంకరాచలం, బాలరాజు, సుబ్రి, కృష్ణారెడ్డి, అల్లి శీన, ఆదిల్, మంజునాథ్, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ చేస్తున్న నేతలు

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాలల్లో సైన్స్ ప్రయోగాలు చేయించి బహుమతులు అందజేశారు. విజలాపురంలోని ప్రభుత్వ పాఠశాల, రాజుపేట వద్ద గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్లో సైన్స్ ప్రయోగాలను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, జ్యోతిశ్వర్ గాంధీ, ఎస్‌ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రీన్ వ్యాలీ స్కూల్లో సైన్స్ ప్రయోగాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

# కూటమి ప్రభుత్వంలో నిరుపేదలకు ఆర్థిక సహాయం

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
నిరుపదులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం ఇంజనీరింగ్ పి ఫోర్ ద్వారా సంగనేకుప్పం గ్రామానికి చెందిన కమల టైలరింగ్ షాప్ కు 30 వేల, రామకుప్పనికి చెందిన త్రివేణి కు తినుబండారాలు దుకాణంకు 30 వేలు ఆర్థిక సాయం అందించి దుకాణాలను ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూర దృష్టితో ప్రతి నిరుపేదలు ఆత్మస్తైరంతో ముందుకెళ్లాలని ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గంట్ల రెడ్డి, పద్మనాభరెడ్డి, బాలరాజు, సుబ్రి, మురళి, అదిల్, మంజునాథ్, పద్మనాభం, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


దుకాణాన్ని ప్రారంభిస్తున్న టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ





కూరగాయలలో అలంకరించుకున్న కృషికకు ప్రథమ బహుమతి అందిస్తున్న పాఠశాల అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ .బహుమతులు అందుకుంటున్న విద్యార్థినులు. జీర్ణవ్యవస్థ నమూనాకు ప్రథమ బహుమతి అందుకున్న నమృత, రితిక, వైష్ణవి.

# శ్రీ సరస్వతి విద్యా మందిరంలో జాతీయ సైన్స్ దినోత్సవం

## విజేతలకు బహుమతులు..
## ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ..

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :** అమరాపురంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కలవటాల మురళీకృష్ణ , పాఠశాల అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ ప్రారంభించారు. విజ్ఞాన ప్రదర్శనలు ఉదయం 10-30 నిమిషాల నుండి ప్రారంభమై 12-30 గంటల వరకు నిర్వహించారు. స్థానిక పరిసర పాఠశాల చిన్నారులు ఈ సూచించిన సమయంలో వీక్షించి, సంతోషం వ్యక్తం చేశారు. ఎల్కేజీ నుండి 7వ తరగతి వరకు విద్యార్థులు సైన్స్ దినోత్సవం సందర్భంగా అందంగా, చక్కగా ఆకర్షించే విధంగా నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు.

పాఠశాల అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ ప్రధానోపాధ్యాయుడు కలవటాల మురళీకృష్ణ చేతుల మీదుగా మొదటి బహుమతి విద్యార్థి కృషిక కూరగాయల షేర్లు. రెండవ బహుమతి అడవి జంతువుల విద్యార్థిని మౌనిక పూర్వి. పక్క గృహాలు నమూనాలో తేజస్ గౌడ తృతీయ బహుమతి. మొక్కల భాగాలను నమూనా లో ధరణి విద్యార్థిని ద్వితీయ బహుమతి, పండ్ల మొక్కల నమూనా రస్విల్ విద్యార్థి తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న పాఠశాల అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ ప్రధానోపాధ్యాయులు కలవటాల మురళీకృష్ణ





ప్రకృతిలో రుతువులు నమూనాకు తృతీయ బహుమతి అందుకున్న శబనూర్, తనుశ్రీ ,మౌనిక . అడవి జంతువులు నమూనాకు ద్వితీయ బహుమతి అందుకున్న మౌనిక పూర్వి . పక్కా గృహం నమూనాకు తృతీయ బహుమతి అందుకున్న తేజస్ గౌడ



లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న జడ్పీటిసి ఉమేష్


# ఎన్టీఆర్ భరోసా పెనన్లు పంపిణీ

### జడ్పీటిసి ఉమేష్.

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :** మండల కేంద్రంలో శనివారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు జడ్పీటిసి ఉమేష్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వ తాతలకు కుటుంబానికి ఒక పెద్ద కొడుకు లాగా అన్నలాగా అండగా నిలిచారని కొనియాడారు అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అవ్వ తాతలకు ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో ఏ ఒక్క నెలా ముందుగా పెన్షన్ పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది అందులో భాగంగానే మండల కేంద్రంలోని వేరువేరు ప్రాంతాల్లోనూ జరిగిన పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ అందుకున్న లబ్ధిదారులందరూ సంతోషం వ్యక్తం చేశారు.

# వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న కూలీలకు మరో 50 రోజులు పని దినాలకు అవకాశం

### ఎంపీడీవో గంగాధర్.. ఏపీవో మంజునాథ్




**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :** మండలం రైతులకు, కూలీలకు, రైతు కూలీలకు అగళి మండలాన్ని కరువు ప్రాంతంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం తీపికబరును అందించింది నూరు రోజులు పూర్తి చేసుకున్నటువంటి జాబ్ కార్డు కు అదనంగా అదనంగా పనిచేసుకోవడానికి 50 రోజుల పని దినాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగినది కావున మండల ప్రజలు, కూలీలు,రైతు కూలీలు సద్వినియోగం చేసుకొని అదనంగా కల్పించినటువంటి 50 రోజులను ఈ మార్చి నెల లోపల పూర్తి చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఐఏఎస్,ప్రాజెక్టు డైరెక్టర్ విజయ ప్రసాద్ తెలియజేసారని ఏపీ ఓ మంజునాథ్ తెలిపారు. కావున అందరు కూడా ఉపాధి హామీ పథకంలో 50 రోజులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల అభివృద్ధి అధికారి గంగాధర్ ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారి మంజునాథ్ తెలియజేసారు



సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు

# కల్లుమర్రిలో సైన్స్ ఫెయిర్

### మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :** కల్లుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్నో మండల పార్టీ అధ్యక్షులు నాగరా ప్రారంభభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను అయన తిలకించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సిబ్బంది స్కూల్ కమిటీ చైర్మన్ సూరప్ప పెద్ద మూర్తి తదితరులు పాల్గొన్నారు



నమూనాలను తిలకిస్తున్న నాగరాజు

# చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### తహసిల్దార్ చంద్రశేఖర్..

**రోళ్ల,(తెలుగోడు)ఫిబ్రవరి 28:** భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ కె.ఆర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని టి.డి పల్లి గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు హక్కులు పరిరక్షణ సమానత్వం సామాజిక న్యాయం చట్టపరమైన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.సమాజంలో సమానత్వం నెలకొల్పడం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఇదాయిత్ వుల్లా,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప,ప్రజలు పాల్గొన్నారు.



చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్

# శ్రీ వీరనాగమ్మ మిల్క్ పార్లర్ ప్రారంభం

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :** అమరాపురం లో శ్రీ వీరనాగమ్మ మిల్క్ పార్లర్ శనివారం నిర్వాహకులు శ్యాంసుందర్ అన్నపూర్ణమ్మ . పూజలు చేసి ప్రారంభించారు. వీర సేవ కళ్యాణ మండపం దగ్గర గల మిల్క్ పార్లర్ ను ప్రారంభించారు. ప్రజలు నాణ్యమైన పాలు, పెరుగు, నెయ్యి, తేనె పానీయాలు అందజేస్తామని తెలిపారు. అత్యధిక సంఖ్యలో వినియోగదారులు సంప్రదించి కొనుగోలు చేయాలని వారు కోరారు.




శ్రీ వీరనాగమ్మ మిల్క్ పార్లర్
శ్రీ వీరనాగమ్మ మిల్క్ పార్లర్ ప్రారంభించిన దృశ్యం




గుడ్డుగురికిలో పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల నాయకులు. మల్లినమడుగులో పెన్షన్ పంపిణీ చేస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి

# ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లు పంపిణీ

### టిడిపి నాయకులు..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. హులికుంట పంచాయితీ గిడ్డబొమ్మనహళ్ళి వన్నారనహళ్ళి, గుడ్డుగురికి, గొట్టుగురికి బి.జీహల్లి అగ్రహారం,జి.జి హట్టి, హోట్టెబెట్టా దాసప్పాపాళ్యం, మల్లినమడుగు,తదితర గ్రామాల్లో పెన్షన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార సమితి కన్వీనర్ వి.యం పాండురంగప్ప సింగల్ విండో అధ్యక్షులు దాసరెడ్డి,టిడిపి మండల కన్వీనర్ జి.కె ఈరన్న ఏపీ ఐ ఐ సి డైరెక్టర్ రామక్రిష్ణ, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్,మాజీ క్లస్టర్ ఇంచార్జ భరత్,క్లస్టర్ కో కన్వీనర్ మారుతీ, మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్,యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, నియోజకవర్గ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, పంచాయతీ అధ్యక్షులు శ్రీనివాస్,నాగేంద్ర,యువ నాయకులు బాలకృష్ణ మంజునాథ్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనాథ్, వీఆర్వోలు,సచివాలయ ఉద్యోగులు, వివిధ పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.




రోళ్లలో పెన్షన్ పంపిణీ చేస్తున్న నాయకులు



గొట్టుగురికి లో పెన్షన్ పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

# 3న స్వామీజీల ఆరాధన మహోత్సవ కార్యక్రమం

**గుడిబండ (తెలుగోడు), ఫిబ్రవరి 28 :** మండల పరిధిలోని పిసి గిరి గ్రామం శ్రీ లింగార్య అచల ఆశ్రమంలో ఈనెల 3వ తేదీ శ్రీ లింగార్య అచల ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ బ్రహ్మశ్రీ లింగార్య స్వామీజీ, శ్రీ బ్రహ్మశ్రీ డాక్టర్ జయదేవ చార్య సద్గురు స్వామీజీ, శ్రీ బ్రహ్మశ్రీ కరియప్ప స్వామీజీల ఆరాధన మహోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్మన్ ద్యావరప్ప, ట్రస్ట్ సభ్యులు చిక్కన్న, నాగరాజు తెలిపారు. 3న గంగపూజ, సుప్రభాత, అనంతోత్సవ, గురు భజన, సమాధుల పూజ, ధ్వజరోహణ, భక్తాదుల ఉపన్యాసం,అన్నదాన కార్యక్రమం 4వ తేదీ మహా మంగళహారతి, తీర్థ ప్రసాదం వియోగం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ పరిసరాల ప్రజలు, భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



ట్రస్ట్ చైర్మన్ ద్యావరప్ప



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు కె. భూతన్న

# ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :** మడకశిర మండల పరిధిలోని టి.డి.పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న ఆధ్వర్యంలో భారత విజ్ఞాన గని సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న మాట్లాడుతూ భారత దేశ వైజ్ఞానిక శాస్త్ర రంగంలో ఎవ్వరూ చేయలేని పరిశోధనలను అత్యంత చౌకగా, సునాయసంగా చేసి ప్రపంచ వినువీధుల్లో భారతదేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార. వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను అత్యంత శక్తివంతమైన దేశంగా, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికగా నిలిపి ,తన “రామన్ ఎఫెక్ట్” ద్వారా భౌతిక శాస్త్రంలో తొలి నోబుల్ అవార్డు అందుకొంటూ, ప్రతిష్టాత్మకమైన భారతరత్న పొంది, వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా నిలిచిన కాంతి పుంజం సి .వి .రామన్. ఆయన మాటల్లోనే చెప్పాలంటే “కష్టపడి పని చేయండి, ఆలోచించండి, కొత్తవి కనుగొనండి” అన్న సి .వి .రామన్ సందేశం నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్,సి.పి.రవీంద్ర గవ్వల రామకృష్ణ, కె.రఘునాథ్ రావు, పరమేశ్వర్, ముబీనా,చైతన్య విద్యార్థులు పాల్గొన్నారు.




దాసప్పాపాళ్యంలో పెన్షన్ పంపిణీ చేస్తున్నా నాయకులు. దొమ్మరాహట్టిలో పెన్షన్ పంపిణీ చేస్తున్న యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్



సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



కిడ్నీ బాధిత చిన్నారిని రూ. 10 వేలు పింఛన్ అందజేస్తున్న టీడీపీ నేత మునెప్ప. వృద్ధురాలుకు పింఛన్ అందజేస్తున్న టీడీపీ నేత వీరేష్ గౌడ్. హెచ్ మురవణిలో పింఛన్లు అందజేస్తున్న టీడీపీ నాయకులు. చిన్నతుంబళంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప

# అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### అవ్వాతాతలకు అండగా సీఎం చంద్రబాబు జజ

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**

పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద సామాజిక పింఛన్ల పంపిణీ అట్టహాసంగా జరిగింది. పెద్దకడబూరు గ్రామంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నరవ శశిరేఖ అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎస్సీ కాలనీలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, బీసీ కాలనీలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్టు రామాంజనేయులు, టీడీపీ బూత్ యూనిట్ ఇన్ చార్జ్ తలారి అంజీ, సొసైటీ అధ్యక్షులు మీ సేవ ఆంజనేయులు టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున వృద్ధులు, వికలాంగులు, వితంతులకు పింఛన్లు పంపిణీ చేశారు. బసలదొడ్డిలో టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, చిన్నతుంబళంలో టీడీపీ సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్, సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ, టీడీపీ మండల కార్యదర్శి పూజారి ఈరన్న, టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు, టీడీపీ నాయకులు ఏక హనుమంతు, జాలవాడిలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ యంకన్న, రేషన్ డీలర్ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు రాముడు, వీరేష్, తాయన్న రామకృష్ణ, భీమేష్, రంగన్న పింఛన్లు అందజేశారు. హెచ్ మురవణి గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, బూత్ యూనిట్ మురళీ, టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ సొంటెన్న, బూత్ ఇన్ చార్జ్ దుమ్మల శివ, కంబదహాల్ లో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. చిన్నకడబూరులో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, బాపులదొడ్డిలో టీడీపీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, హనుమాపురంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రంగన్న, రాజశేఖర్, పీకలబెట్టలో టీడీపీ నాయకులు హనుమంతు, ఓబులేష్, కంబళదిన్నెలో టీడీపీ నాయకులు నాగేంద్ర, కల్లుకుంటలో టీడీపీ నాయకులు దాసప్ప రెడ్డి, తాయన్న, బీసీ నరసప్ప, మేకడోణలో టీడీపీ నాయకులు హజరత్ వలి, రాఘవరెడ్డి, వడ్ల ఖాజా, నౌలేకల్ లో టీడీపీ నాయకులు నరసింహులు, మానప్ప, అయ్యప్ప, నగేష్, రాజు, ముచ్చిగిరిలో టీడీపీ నాయకులు బెల్లం ఈరన్న, వెంకటేష్అవ్వాతాతలకు పింఛన్లను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు వరంలాంటివని అన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. సామాజిక పింఛన్ల కోసం కూటమి ప్రభుత్వం నెలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



పెద్దకడబూరులో అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ నేతలు నరవ దంపతులు



పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి



హనుమాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత బీపీ ఈరన్న . ఎస్సీ కాలనీలో పింఛన్ అందజేస్తున్న టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు. బాపులదొడ్డిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత నర్సిరెడ్డి. బసలదొడ్డిలో వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న టీడీపీ నేత గవిగట్టు ఈరన్న



.జాలవాడిలో సామాజిక పింఛన్ల పంపిణీ చేస్తున్న టీడీపీ నేత ముక్కన్న . కల్లుకుంటలో వికలాంగురాలికి పింఛన్ అందజేస్తున్న దృశ్యం. చిన్నకడబూరులో వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు. వృద్ధురాలుకు పింఛన్ అందజేస్తున్న టీడీపీ నాయకులు



రిలయన్స్ పౌండేషన్ తరుపున టైలరింగ్ కిట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత బీపీ ఈరన్న

## గ్రామీణ టైలర్లకు రిలయన్స్ ఫౌండేషన్ చేయూత

టైలరింగ్ కిట్లు పంపిణీ

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం గ్రామీణ టైలర్లకు టైలరింగ్ కిట్లు పంపిణీ చేశారు. గ్రామంలో స్వయం ఉపాధిగా టైలరింగ్ వృత్తిని కొనసాగిస్తున్న వారికి అవసరమైన పరికరాలతో కూడిన కిట్లను అందజేసి సంస్థ సామాజిక బాధ్యతను చాటుకుంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిని ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. టైలరింగ్ వృత్తి ద్వారా కుటుంబాలను పోషిస్తున్న మహిళలు, యువకులకు ఈ కిట్లు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్న రిలయన్స్ ఫౌండేషన్ను ఆయన అభినందించారు. గ్రామీణ స్థాయిలో స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో భాగంగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. టైలర్ల ఆదాయం పెరిగేలా అవసరమైన సహాయం అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిప్ సంస్థ అధికారి కరుణప్ప పాల్గొని సంస్థ తరపున సహకారం అందించారు. కిట్లు అందుకున్న లబ్ధిదారులు సంస్థకు మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ పౌండేషన్ సంస్థ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



కిట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మహిళలు

## ప్రతిభ హైస్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**

కౌతాళం మండలం కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం భారతరత్న, నోబుల్ బహుమతి గ్రహీత, "రామన్ ఎఫెక్ట్"ను కనుగొని ప్రపంచాన్ని అబ్బురపరిచిన గొప్ప మేధావి సివి రామన్ చిత్రపటానికి పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయ బృందం పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్ మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న విజ్ఞాన (సైన్స్) తరుణంలో విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో విద్యాభివృద్ధిలో ఎదుగుతూ వాతావరణం లో జరుగుతున్న మార్పులను గ్రహించి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా నైపుణ్యం కలిగిన విద్యను అభ్యసించి సమాజానికి ఒక గుర్తింపు తెచ్చేలా ముందడుగు వేయాలని సూచించారు. విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు ఆకర్షణగా నిలిచాయి. నాలుగవ తరగతి చదువుతున్న లక్ష్మీ ప్రియ అనే విద్యార్థిని సైన్స్ కు సంబంధించినటువంటి పాటకు నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. సైన్స్ నమూనాలను చిత్రీకరించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు విరుపాక్షి, బయాలజికల్ ఉపాధ్యాయులు రాజు, పాఠశాల పర్యవేక్షకురాలు జయలక్ష్మి, భీమేష్, శ్రీను, శిరీష ముంతాజ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారి



ప్రతిభ హైస్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం




ప్రతిభ హైస్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని తిలకిస్తున్న దృశ్యం



పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

## సమాజాభివృద్ధికి ఉపాధ్యాయ వృత్తి కీలకం

ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరుడు ..

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**

సమాజాభివృద్ధికి ఉపాధ్యాయ వృత్తి కీలకం అని ప్రధానోపాధ్యాయులు పలుకూరు చంద్రశేఖరుడు అన్నారు కౌతాళం మండలం కామవరం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూలులో జరిగిన పదవీ విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కత్తి మీద సాము లాంటిదని, ఎన్నో వేల మంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఆ భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. అంకితభావంతో, క్రమశిక్షణ నైతిక విలువలు కలిగి విద్యార్థుల మానసిక స్థితిగతులను తెలుసుకొని వారికి మంచి భవిష్యత్తును అందించాలనే తపన తప్ప ఆలోచన లేని ఒకే ఒక వృత్తి ఉపాధ్యాయ వృత్తి. నా విద్యార్థి ,నా పిల్లలు అని భావించి కుటుంబ సమస్యలు సైతం పక్కనపెట్టి విద్యార్థుల ఎదుగుదల కోసమే సమయాన్ని కేటాయించి పనిచేస్తామని అన్నారు. నా సర్వీసు ఎలాంటి ఒడిదడుగులు లేకుండా రిటైర్మెంట్ వరకు నాకు సహకరించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు రుణపడి ఉంటానని. కంటతడి పెట్టుకుని ఆవేదన వ్యక్తం చేశారు. ం ఉపాధ్యాయులు మాట్లాడుతూ శేష జీవితాన్ని ఆరోగ్యంగా గడపాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామని అన్నారు. ఈ సన్మాన సభలో మండల విద్యాశాఖ అధికారి శోభారాణి, కాంప్లెక్స్ చైర్మన్ రమేష్ నాయుడు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు గౌసియా, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, తదితరులు

# ఇంటింటికి పింఛన్లు పంపిణీ

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల పంపిణీ చేస్తున్న వివిధ రకాల పెన్షన్ల నగదును లబ్దిదారుల ఇంటింటికి సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు, విఆర్ఓలు వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. మార్చి నెలకు పెన్షన్ నగదును శనివారం తెల్లవారుజామున 6గంటల నుంచి పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని కొన్ని గ్రామాలలో టీడీపీ నాయకుల చేతులు మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర సామాజిక పింఛన్లు మొత్తం 6,142 ఉన్నాయి. శనివారం సాయంత్రం 6గంటల వరకు 5,749 మందికి పంపిణీ చేసి 93 శాతం పింఛన్ల పంపిణీ జరిగింది. బత్తలపల్లి సచివాలయం పరిధిలో ఎంపీడీవో నరసింహనాయుడు, డిప్యూటీ ఎంపీడీవో క్రిష్టప్ప తదితరులు పింఛన్ల నగదును పంపిణీ చేశారు. మండలంలో పింఛన్లు పంపిణీ ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించారు.

# ఉపాధి శ్రామికులకు 50 రోజులు అదనపు పనిదినాలు

**ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి ..**
**ఎపిఓ ఓబుళప్ప ..**





**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
ఉపాధి హామీ పథకం కింద శ్రామికులకు అదనంగా 50 రోజులు అదనపు పనిదినాలు కల్పిస్తున్నట్లు ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి,ఎ పి ఓ ఓబుళప్ప,తెలిపారు. రొళ్ల మండలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కరువు ప్రాంతంగా గుర్తించిన నేపథ్యంలో నూరు రోజులు పూర్తి చేసుకున్న జాబ్ కార్డు శ్రామికులకు అదనంగా 50 రోజుల పని దినాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించిందన్నారు. కావున మండల ప్రజలు, కూలీలు, రైతు కూలీలు సద్వినియోగం చేసుకొని అదనంగా కల్పించిన 50 రోజులను ఈ మార్చి నెల లోపు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,ప్రాజెక్టు డైరెక్టర్ విజయ ప్రసాద్ ఇందుకు సంబందించిన ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఉపాధి హామీ పథకంలో 50 రోజులను సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి నాగేశ్వరావు శాస్త్రి,ఉపాధి హామీ పథకం అదనపు అధికారి ఓబుళప్ప తెలియజేసారు.



అమ్మవారికి పూజలు నిర్వహించిన దృశ్యం. అమృత కలశం పఠించిన మహిళలకు ఒడి బియ్యం ప్రసాదం అందిస్తున్న దృశ్యం

# సంస్కృతి పరిరక్షణకు మహిళల సంకల్ప దీక్ష

**ముదిగుబ్బలో ఆధ్యాత్మిక వాతావరణం..**
**ఒడి బియ్యంతో ఐక్యతా సందేశం..**
**అమృత కలశం పఠించిన 400 మంది మహిళలకు ఒడి బియ్యం ప్రసాదం..**
**భక్తి భావనల మధ్య వాసవి ఆలయంలో మహిళా ఐక్యత ఘట్టం..**
**భక్తి, భోజనం, భావోద్వేగాల సమ్మేళనం..**
**వాసవీ మాత ఆశీస్సులతో మహిళా ఐక్యతకు ఒడి బియ్యం వేదిక..**

**ముదిగుబ్బ (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
ముదిగుబ్బ పట్టణం శనివారం ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడింది. సాధారణంగా నిత్యపూజలు, దర్శనాలతో సందడిగా ఉండే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం మహిళా శక్తి, సంస్కృతి పరిరక్షణ, సామూహిక చైతన్యానికి ప్రతీకగా మారింది. వడి బియ్యం పంపిణీ కార్యక్రమం కేవలం దానం కాదు, ఆత్మీయతను పంచే ఆధ్యాత్మిక మహోత్సవంగా నిలిచింది. 'అమృత కలశం'తో ఆరంభమైన ఆధ్యాత్మిక యాత్ర కార్యక్రమానికి ప్రాణం పోసింది. అమృత కలశం పఠనం, వాసవి మాత త్యాగం, అహింసా సిద్ధాంతం, సమాజ శ్రేయస్సు కోసం చేసిన సంకల్పం ఈ గాథను దాదాపు 36 వారాల పాటు 400 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో చదువుతూ నేటి యువతకు వినిపించారు. "వాసవి మాత కథ ప్రతి ఇంటిలో వినిపించాలి. యువతకు ఆదర్శం కావాలి" అనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య మహిళా మండలి చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

***పూజా వైభవం... మంత్రోచ్చారణల మధ్య పరవశం***

ఉదయం ఆలయ ప్రాంగణం మంగళవాయిద్యాలతో మార్మోగింది. అర్చకులు రంగాచార్యులు మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, పుష్పాలతో అమ్మవారిని



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు



పూజలందుకున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు

శోభాయమానంగా తీర్చిదిద్దారు. మంత్రోచ్చారణల మధ్య సాగిన ప్రత్యేక పూజలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను ప్రసాదించాయి.

***ఒడి బియ్యం..***


సాంప్రదాయంగా వడి బియ్యం శుభకార్యాల సంకేతం. అయితే ఈసారి అది మహిళా ఐక్యతకు చిహ్నమైంది. సుమారు 390 మంది ఆడపడుచులకు వడి బియ్యం అందజేశారు. ప్రతి మహిళకు ఇచ్చిన వడిబియ్యం వెనుక కేవలం ధాన్యం కాదు, ఆత్మీయత, గౌరవం, పరస్పర సహకారం నిండివున్నాయని పలువురు భావోద్వేగంగా పేర్కొన్నారు. ముదిగుబ్బ మండలంలోని పలు గ్రామాలతో పాటు జిల్లాలోని ఇతర మండలాల నుంచి కూడా ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సంప్రదాయ వేషధారణలో వచ్చిన మహిళలు ఆలయాన్ని ఉత్సవవాతావరణంగా మార్చారు. భక్తిగీతాలు, "జై జై వాసవిమాత" నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.

***మహిళా మండలి కృషి – సమన్వయానికి నిదర్శనం...***

ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు అంబటి జయశ్రీ, భాగ్యరేఖ, సునీత, హరిణి, కృష్ణం మాధవి, భాను, కనక, రాధా, ప్రవల్లిక, సుకన్య, శ్రీవల్లి, వాసవి, పాతూరు లక్ష్మీ, అఖిల, నిహారిక, కుమారి, సువర్ణ, మాధవి, ఉషా, లతా, శశికళ, జ్యోతి, మౌనిక, సిరి తదితరులతో పాటు "స్మైలీ స్టార్స్" బృందం సమిష్టిగా కృషి చేశారు. ప్రతి దశలో సమన్వయంతో వ్యవహరించి ఆదర్శంగా నిలిచారు.

***ఐక్యతకు కొత్త ఊపు..***

వాసవి మాత ఆశీస్సులతో జరిగిన ఈ వడి బియ్యం మహోత్సవం ద్వారా మహిళా శక్తి, ధార్మిక విశ్వాసం, సామూహిక చైతన్యం ఒకటిగా మిళితమయ్యాయి. సమాజంలో ఐక్యత, సేవాభావం, పరస్పర గౌరవం మరింత బలపడాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఒక దినోత్సవం మాత్రమే కాదు, మహిళా శక్తి, సంస్కృతి పరిరక్షణకు స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

# బాలాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
మండల కేంద్రంలోని బాలాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శన లో ఉంచారు. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు నమూనాలు ఆర్గానిక్ అగ్రికల్చర్ ఫామింగ్, సోలార్ సిస్టం, రైన్ వాటర్ హార్వెస్టింగ్, వాటర్ అండ్ ఎయిర్ పొల్యూషన్, సైబర్ క్రైమ్ ను అరికట్టుట గురించి మొదలైన ఎన్నో ప్రాజెక్టులను ప్రదర్శించారు. విశ్రాంత ఉద్యోగి గోవిందప్ప,లక్ష్మీ విద్యా నికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర పాఠశాలల విద్యార్థులు మొదలైన ఎంతోమంది ఈ ప్రదర్శనని వీక్షించి పిల్లలను అభినందించారు.



నమూనాలను ఉపాధ్యాయులకు వివరిస్తున్న విద్యార్థులు

# ఘనంగా మైలార లింగేశ్వరస్వామి 14వ వార్షికోత్సవం

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
మండలంలోని మధూడి గ్రామంలోని చాకలివీధిలో వెలసిన శ్రీ మైలారలింగేశ్వర స్వామి 14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, గంగపూజ, రుద్రాభిషేకం, హోమం నిర్వమించారు. గౌరవయ్యల నృత్యం అలరించింది. తదుపరి భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ఆలయ ధర్మ కర్తలు శివలింగప్ప దేవిరమ్మలు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో మైలార లింగేశ్వర స్వామి



హోమం నిర్వహిస్తున్న శివలింగప్ప కుటుంబసభ్యులు

# ఆరుగురు డైరెక్టర్ల ఏకగ్రీవ ఎంపిక

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
అమరాపురం శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో శనివారం తాలూకా వక్కలిగా కుంచటిగా సంఘం డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా 6 మంది ఎంపికయ్యారు. అమరాపురం. మండలంలో గౌడనకుంట గ్రామానికి చెందిన విశ్వేశ్వర, విరప సముద్రం గ్రామానికి చెందిన ఎన్. గణేష్, హల్కూర్ గ్రామానికి చెందిన కాంతరాజు, అమరాపురం గ్రామానికి చెందిన చంద్రప్ప కనకనపల్లి గ్రామానికి చెందిన కే ంచప్ప, కెంకేర గ్రామానికి చెందిన తిప్పేస్వామి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎంపిక చేసిన స్టీరింగ్ కమిటీ సభ్యులు ఈర కేతరాయ,, సత్యనారాయణ, పుట్టరాజు, కృష్ణమూర్తి, జయరామప్ప తదితరులు ఉన్నారు.



# పెన్షన్ల పంపిణీ

**రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ..**

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మడకశిర మండలం లోని మెలవాయి,జక్కేపల్లి, గుడ్డంపల్లి గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ లక్ష్మి నారాయణ తోపాటు మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, నరసిగౌడ్, భాస్కర్, హరినాథ్ రెడ్డి, ఝు నరసిగౌడ్, నాగరాజు, రంగనాధ్ నాయకులు, కార్యకర్తలు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పెన్షన్ పంపిణీ చేస్తున్న రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ

# మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన

**పూర్వ విద్యార్థి , శాస్త్రవేత్త మంజునాథ్‌కు సత్కారం ..**

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
స్థానిక మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని విద్యార్థులు పాఠశాల యాజమాన్యం ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా ప్రస్తుత సమాజంలో జరుగుతున్నా సాంకేతికను అందిపుచ్చుకొని విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. ఇందులో సోలార్ సిస్టం, న్యూక్లియర్ పవర్ ప్రాజెక్ట్, రైన్ డిటెక్టర్, క్రాప్ ప్రొటెక్షన్ మోడల్, యాక్సిడెంట్ ప్రివెన్షన్, ఫేసెస్ ఆఫ్ మూన్, డిజిటల్ హోమ్, ఫైర్ ఫైటర్ రోబో, లేజర్ సెక్యూరిటీ సిస్టం, క్లాప్ సెన్సార్ వాటర్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్, బజార్ గేమ్, రివర్ క్లీనింగ్ మిషన్, డ్రోన్ మోడల్, ఎలక్ట్రిక్ లిఫ్ట్, జల, ధ్వని, వాయు కాలుష్యం, స్వచ్ఛ భారత్ మిషన్, సౌండ్ విజువలైసర్ సిస్టం, హార్ట్ లంగ్ కిడ్నీ మోడల్, ఇండియన్



సైన్స్ ఫేర్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్, శాస్త్రవేత మంజునాథ్, పాఠశాల యాజమాన్యం

ఆర్మీ మోడల్, బయోడైవర్సిటీ, వివిధ రకాల కాలాలు దాదాపుగా 130 నమూనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మురళి పాఠశాల పూర్వ విద్యార్థి,శాస్త్రవేత్త డాక్టర్ కె. మంజునాథ్, ప్రతి ఒక్క విద్యార్థి నమూనా వద్దకు వెళ్లి తిలకించి విద్యార్థులకు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ కూడా రాబోయే కాలంలో మంచి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. మంజునాథ్, మండల తహసిల్దార్ చంద్రశేఖర్ మండల ఆర్ ఐ గిరియప్ప పాఠశాల కరస్పాండెంట్ జి. సన్న తిమ్మప్ప,పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యోగానంద,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ఆశక్తికరంగా తిలకించారు.



తహసీల్దార్ చంద్రశేఖర్ ఆర్ఐని స్వాగతిస్తున్న పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు



పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత శాస్త్రవేత్త. మంజునాథ్‌ను సత్కారిస్తున్న పాఠశాల యాజమాన్యం .
విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత మంజునాథ్, పరిపాలన అధికారి యోగానంద్

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**అగళి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ప్రభుత్వ సిబ్బందితో కలిసి శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. కోడిపల్లి లో కేఎన్ రమేష్, ఇరిగేపల్లిలో సర్పంచ్ సోదరుడు మంజు చరణ్, హళ్ళికెరలో మండల రైతు సంఘం అధ్యక్షుడు రామన్న, డొక్కల పల్లిలో సింగల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి,మధూడిలో మండల కన్వీనర్ తిప్పేస్వామి,డీలర్ రమేష్,అగళి శిరా రోడ్డు ఏరియాలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం ఆర్ శివరాములు, ఇరిగేపల్లి గొల్లహట్టిలో మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, ఇరిగేపల్లి పంచాయతీ టిడిపి అధ్యక్షుడు రెడ్డి, నరసంబూదిలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గోవిందరాజు, తదితర గ్రామాల్లో ఆయా గ్రామాలకుసంబంధించిన నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ లు దొడ్డేగౌడ్,చంద్రమౌళి, నరసింహమూర్తి,సూర్య ప్రకాష్,పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్, మహేష్,జీవన్, సురేష్, రాజు నాయక్, సచివాలయ సిబ్బంది, పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న ఆయా గ్రామాల నాయకులు సచివాలయ సిబ్బంది



లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న ఆయా గ్రామాల నాయకులు సచివాలయ సిబ్బంది




నూతన చైర్మన్ టీజీ పాండురంగయ్య శెట్టి , మంత్రాలయం ఇంచార్జి ఎన్ రాఘవేందర్ రెడ్డి కి స్వాగతం పలికిన ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం ఈవో శ్రీ మతి కే. వాణి . ఉరుకుంద వీరన్న స్వామిని దర్శించుకున్న టీజీ పాండురంగయ్య శెట్టి , ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి. ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రాలయం ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి , పురుషోత్తం రెడ్డి , జిల్లా అధ్యక్షులు బిజెపి రామకృష్ణ, సురేష్ నాయుడు కూటమి నాయకులు

# ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

### చైర్మన్‌గా పాండురంగయ్య శెట్టి .. మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్‌లిరాఘువేందర్ రెడ్డి..

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
కౌతాళం మండలంలో ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు శనివారం శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా పాండురంగయ్య శెట్టి, 12 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్‌లిరాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ పాండురంగయ్య శెట్టి, మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి, టిడిపి నాయకులకు ఈవో కె.వాణి స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం సిబ్బంది పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు.




ప్రమాణ స్వీకారం చేసిన ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు

ఆలయ ట్రస్ట్ చైర్మన్ , సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ ట్రస్ట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పాండురంగయ్య శెట్టి , 12 మంది సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాలు కేవలం ఆరాధనా కేంద్రాలే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలని, భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా, అభివృద్ధి దిశగా కమిటీ పనిచేయాలని సూచించారు. ఆలయ ప్రతిష్టను మరింత పెంపొందించి భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ఎన్. రాకేష్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర కార్యదర్శి బాపురం.పురోషోత్తం రెడ్డి ,కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప,బిజెపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ,మాజీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంత హాజరయ్యారు. కౌతాళం మండలం అధ్యక్షులు సురేష్ నాయుడు, టిబి ఎల్ఎల్‌సి చైర్మన్ టిప్పు సుల్తాన్, కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు,అడివప్ప గౌడ్, కురువ వీరేష్, డాక్టర్ నీలి రాజానందన్, కోసిగి మండలం నాయకులు ముత్తురెడ్డి పల్లెపాడు రామిరెడ్డి,తోవి రామకృష్ణ,అరివిలి వీరేష్, బసలదొడ్డి ఈరన్న, కందనతి నర్సప్ప, చావిడి వెంకటేష్,స్థానిక నాయకులు,ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార వేడుకను విజయవంతం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రాలయం ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి



ప్రమాణ స్వీకారం చేసిన ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ పాండురంగయ్య శెట్టి, మంత్రాలయం ఇంచార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డిని సన్మానించిన దృశ్యం

## పింఛన్లు పంపిణీ

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
కౌతాళంలో లబ్ధిదారులకు టిడిపి నాయకులు శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. 1వ తేదీ సెలవు దినం కావడం తో ఒక రోజు ముందే పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని కూటమి పార్టీ అడుగులు వేస్తున్నట్లు తెలియజేశారు.రాష్ట్ర భవిషత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మంజునాథ్ సిద్దు చిరంజీవి వీరప్ప పుగ్గి నాగప్ప రఘురాం పింజారి బాబు బిజెపి నాయకులు నబి ౨ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ




గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ భార్గవి
జాలవాడిలో ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు

## జాలవాడిలో కార్డన్ సెర్చ్

### ఆపరేషన్ 'వజ్ర పహార్'లో విస్తృత తనిఖీలు..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో శనివారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి పర్యవేక్షణలో 'ఆపరేషన్ వజ్ర పహార్'లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు. కోసిగి సీఐ మంజునాథ్, పెద్దకడబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని అనుమానిత ప్రాంతాలు, దుకాణాలు, ఇళ్లు, పంట పొలాల్లో సోదాలు నిర్వహించారు. గంజాయి సాగు, అక్రమ మద్యం, గుట్కా, నాటుసారా వంటి నిషేధిత కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అనంతరం డీఎస్పీ భార్గవి గ్రామస్తులతో సమావేశమై గ్రామంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పంట పొలాల్లో గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నలుగురు సీఐలు, నలుగురు ఎస్ఐలతో సహా సుమారు 40 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో శాంతిభద్రతలు పరిరక్షించడమే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



పొలాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఎస్పీ భార్గవి
దుకాణాల్లో తనిఖీ నిర్వహిస్తున్నపోలీసులు

## జెడ్పీ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

### విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలకు ప్రశంసలు..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
ఆదోని మండల పరిధిలోని చిన్న పెండేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారత ప్రముఖ శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యతను వివరిస్తూ సైన్స్ దైనందిన జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థులకు తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ చంద్రయాన్ – 3 విజయంతో దేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై మరింత ఎత్తుకు తీసుకెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రధానోపాధ్యాయులు శేకన్న ప్రారంభించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే నమూనాలు, ప్రదర్శనలు విజ్ఞానదాయకంగా ఉన్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమన్న, నారాయణమ్మ, శిరీష, వాసవి, భాస్కర్, శ్రీధర్, శ్రీనివాసులు, రామకృష్ణ, కవిత, గీత, యశస్విని తదితరులు పాల్గొన్నారు. పెద్ద పెండేకల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై అభినందనలు తెలిపారు.



శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న ఉపాధ్యాయులు



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, నమూనాలు, ప్రదర్శనలు

## గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ ..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ సొంటెన్న, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బజారి, యూనిట్ ఇంచార్జీ మురళి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న మూడు సీసీ రోడ్లకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న ఆదేశాల మేరకు టీడీపీ గ్రామ అధ్యక్షులు సొంటెన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాంటివని పేర్కొన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నయ్య, గ్రామ ఉపాధ్యక్షులు నరసయ్య, యూనిట్ ఇంచార్జీ దుమ్మల శివ, బూత్ ఇంచార్జి రామలింగ, బీటీ రామ్మూర్తి, నాయకులు చిన్న నరసన్న, గొర్రెల నరసింహులు, శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్ జింకల దస్తగిరి, చెన్నకేశవ, వీరేష్, గోసి నాగరాజు, జంబులన్న, మహబూబ్ బాషా, ఉరుకుందు, సిందాల దేవదాసు తదితరులు పాల్గొన్నారు



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న టీడీపీ నాయకులు



సీసీ రోడ్డు నిర్మాణానికి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

## అవినీతి హెచ్ఎంకు కొమ్ముకాస్తున్న డీఈవో

### తప్పుడు నివేదిక అందించిన ఎంఈఓ -2పై చర్యలు తీసుకోవాలి

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
కౌతాళం మండలం కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ అవినీతికి పాల్పడి పేద విద్యార్థుల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్న హెచ్ఎంపై చర్యలు తీసుకోవడం లేదంటూ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం గేదెకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఏ వి ఎఫ్ కృష్ణ, కాజా, ఆర్ పి ఎస్ ఎఫ్ ఆఫ్రిది,ఆర్ యు ఎస్ ఫ్,రఘు మాట్లాడుతూ కౌతాళం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం అవినీతికి పాల్పడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కించేసిన హెచ్ఎం ప్రభుత్వం నుండి వచ్చిన బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ముచేసుకున్నారన్నారు. అడిగేవారు లేరంటూ ఇష్టానుసారంగా బియ్యాన్ని తరలించారన్నారు. ప్రభుత్వం లక్షలు జీతం ఇస్తున్నా పిల్లల నోటి కాడ కూడు లాక్కొని తినడం విచారకరమన్నారు. హెచ్ఎం అవినీతిపై మండల ఎంఈఓ- 2 విచారణ చేపట్టారన్నారు. ఆమె కూడా హెచ్ఎంకి వత్తాసు పలికి తప్పుడు రిపోర్టు ఇచ్చారన్నారు. అటు విద్యాశాఖ అధికారులు ఇటు ప్రభుత్వాన్ని మోసం చేసిన వీరిద్దరిపై పిజిఆర్ఎస్‌లో కర్నూలు డిఇఓకి ఫిర్యాదు చేసినా దున్నపోతు మీద వాన కురిసినట్లు ఆయన వ్యవహరించడం విచారకరమన్నారు. ఇంతవరకు వారిపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇకనైనా ఉన్నత విద్యాధికారులు చొరవ తీసుకుని అవినీతికి పాల్పడిన హెచ్ఎంను సస్పెండ్ చేయాలని, అయనకు అనుకూలంగా రిపోర్ట్ రాసిన ఎంఈఓ-2పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.



గేదెకు వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘం నాయకులు

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘన స్వాగతం

**రేణిగుంట, ఫిబ్రవరి 28 :**
తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం నేటి శనివారం రాత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కి ఘన స్వాగతం లభించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ,చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ నినాల జయసూర్య, జస్టిస్ దొనాది రమేష్ స్వాగతం పలికారు.



విజన్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను తిలకిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

# విజన్ పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
యాడికి మండల కేంద్రంలోని విజన్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు . సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 వ తేదీన "నేషనల్ సైన్స్ డే" ను జరుపుకోవడం జరుగుతుందని,ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విజన్ విద్యార్థులు తమ మేధా సంపత్తిని ఉపయోగించి విన్నూత్న ప్రయోగాలతో ఆకట్టుకున్నారు...మొదటగా ఈ కార్యక్రమంలో విజన్ కరస్పాండంట్ విశ్వనాథ్ రామన్ ఎఫెక్టు గురించి విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ అనగా కాంతి ఒక మీడియం లో ప్రయానించినపుడు అది పరీక్షే పణం చెంది తన మార్గాన్ని మార్చుకుంటూ వివిధ తీవ్రతలు కలిగిన రేఖలను ఏర్పరుస్తుంది అని,అనాడు ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్టు ఎంతో మంది శాస్త్రవేత్తల పరిశోధనలో ఉపయోగపడుతోందని, మధుమేహం క్యాన్సర్ వంటి వ్యాధుల జన్యులోపాలను రామన్ ఎఫెక్టు ద్వారా తెలుసుకోవచ్చు అని అలాగే విద్యార్థులు మంచి విలువలతో కూడిన జీవన విధానం ను అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు వివరించారు...అలాగే వెటర్నరీ డాక్టర్ సుబ్బారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రుల్లో పురుషోత్తం, పామిశెట్టి రాజు , నిస్సర్,నాని మాట్లాడుతూ ఇక్కడ చేసిన ప్రాజెక్టులు చాలా బాగున్నాయని,అందులో వ్యవసాయంలో సంప్రదాయ ఆధునిక పద్ధతులు, ఎయిర్పోర్ట్,హ్యూమన్ స్కెలిటన్, గుండె, కిడ్నీ ఎనాటమీ,ఇండోర్ గేమ్స్ చాలా ఆకట్టుకున్నాయి అని విద్యార్థులను ప్రశంసించారు...ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,విజన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



చిన్నారులు చేసిన సైన్స్ పరికరాలు




సైన్స్ నమూనాలను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

## శ్రీ పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్‌గా చిన్న నారాయణప్ప

**పయ్యావుల సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు..**
**నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ..**

**బెళుగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కమిటీ మెంబర్ గా ఉరవకొండ పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ చిన్న నారాయణప్ప ఎంపిక పట్ల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ బెళుగుప్ప ధనుంజయ హర్షం వ్యక్తం చేశారు. అలాగే చిన్న నారాయణప్ప ను ఆలయం కమిటీ మెంబర్ గా ఎంపిక చేసినందుకు మంత్రి పయ్యావుల కేశవ్, సోదరులు టిడిపి నేత పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉరవకొండ పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ కురువృద్ధుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న నారాయణప్ప టీడీపీ పార్టీ అభివృద్ధితో పాటు నాయి బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డారన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకు గుర్తించి చిన్న నారాయణప్పకు పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ మెంబర్ గా ఎంపిక కావడం పట్ల ఉరవకొండ నియోజకవర్గం లోని నాయి బ్రాహ్మణులతో పాటు జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ శుభాకాంక్షలు తెలిపారు.





సెంటు ఫ్యాక్టరీని సీజ్ చేసిన అధికారులు

## సెంటు ఫ్యాక్టరీపై చర్యలు

**అధికారుల తనిఖీ .. సీజ్**

**రోళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
సందూర్ జె ఎఫ్ ఎం సి కోర్టు ఆదేశాల మేరకు సెంటు ఫ్యాక్టరీపై చర్యలు తీసుకొంటున్నట్లు రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈనెల 25 న జారీ చేసిన సెర్చ్ వారెంట్ మేరకు చర్యలు చేపట్టడతామన్నారు. అక్రమంగా గంధపు చెక్క నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం ఆధారంగా నిషాథా ఫ్రాగ్రెన్సెస్ కార్యాలయం తనిఖీకి కోర్టు అనుమతి ఇచ్చిందన్నారు. . ఈకార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి,సెక్షన్ ఆఫీసర్ చాప్లనాయక్,తహసీల్దార్ చంద్రశేఖర్,ఎ ఎస్ ఐ హీదాయాతుల్లా ఆర్ ఐ గిరియప్ప,తదితరులు పాల్గొన్నారు.

## పద్మవాణి హైస్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**బాల శాస్త్రవేత్తల ప్రతిభా మెరుపులు..**

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
స్థానిక విజయనగర్ కాలనీలోని పద్మవాణి హైస్కూల్లో శనివారం సర్ సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మిస్ట్రెస్ అలీమా భారత ప్రముఖ శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి, జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించగా, స్కూల్ కరస్పాండెంట్ నాగ పీరయ్య కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఎగ్జిమిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగ పీరయ్య మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. బాల శాస్త్రవేత్తలైన విద్యార్థినీ, విద్యార్థులు దాదాపు 90 సైన్స్ నమూనాలు రూపొందించి తమ సృజనాత్మకతను ప్రదర్శించి,తమలోని ప్రతిభను మెరిపించారు.
ప్రతి ప్రాజెక్టు సందర్శకులను ఆకట్టుకునేలా, ఆలోచనలను రేకెత్తించేలా ఉండటం విశేషం. 9వ తరగతి విద్యార్థులు జి. మేఘన, పి. ప్రవీణ యూనివర్స్ నమూనాతో విశ్వ నిర్మాణంపై సమగ్ర వివరణ ఇచ్చారు. 8వ తరగతి విద్యార్థులు ఎం. తేజ, యు. లోహిత్ రెడ్డి, సి. శశాంక్ తయారు చేసిన చంద్రయాన్-3 నమూనాతో చంద్రయాన్ ప్రయాణాన్ని స్పష్టంగా వివరించారు. 8వ తరగతి విద్యార్థులు పి. లికిత, విజయ్ సింహ ఫీమేల్ రిప్రొడక్టివ్ సిస్టమ్ నమూనా శాస్త్రీయ వివరాలతో ప్రదర్శించారు. ఫ్రీ ఎనర్జీ జనరేటర్ ద్వారా విద్యుత్తును తక్కువ ఖర్చుతో ఎలా ఉత్పత్తిని చేయవచ్చునని సులభంగా వివరించారు. 1వ తరగతి విద్యార్థి జి. ధర్మ చెట్టు నమూనా అద్భుతంగా ప్రదర్శించాడు. స్ఫిగ్మోమానోమీటర్ ద్వారా బీపీ పరీక్ష చేసి విద్యార్థులు ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. 5వ తరగతి విద్యార్థులు నీటిని వృథా చేయకూడదని నీటి సంరక్షణ నాటిక ద్వారా సందేశాత్మకంగా తెలియజేశారు. చెట్లను పెంచండి ఆరోగ్యాన్ని పంచండి నినాదంతో చెట్ల ప్రాముఖ్యతపై చక్కని నాటిక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ మహబూబ్ బాషా, లక్ష్మీదేవి, హరినాథ్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు శైలజ, షబానా అజ్మీ, జ్యోతి, హాజీవలి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన గావిస్తున్న దృశ్యం



సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న దృశ్యం. సైన్స్ ఎగ్జిమిషన్‌లో పాల్గొన్న చిన్నారులతో అధ్యాపకులు

## తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**విశాఖపట్నం (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
విశాఖపట్నంలో జరిగిన పొలిటికల్ లీడర్స్,తెలుగు సెలబ్రిటీ, ఐఏఎస్, ఐపీఎస్ క్రికెట్ లీగ్ టోర్నీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలి మ్యాచ్ సందడిగా సాగింది. సినీ తారలు, రాజకీయ నాయకులు క్రికెట్ ఆడారు.



వెంకటాద్రిపల్లిలో అధికారులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను అందజేస్తున్న వెంకటాద్రి పల్లి సునీల్, ఇతర నాయకులు.
ఆవులెన్నలో పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి

# లబ్ధిదారుల కుటుంబాలకు భరోసా
# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం

**ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ..**
**మండల వ్యాప్తంగా 91.45 శాతం పంపిణీ..**

**బెళుగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
పింఛన్ల లబ్ధిదారుల కుటుంబాలకు భరోసా... ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం అని టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, బెళుగుప్ప పిఎసిఎస్ చైర్మన్ కంచి రాముడు పేర్కొన్నారు.శనివారం బెళుగుప్ప మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సంబంధిత అధికారులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు.బెళుగుప్ప లో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, పిఎసిఎస్ చైర్మన్ కంచిరాముడు, ఇతర నాయకులు, ఆవులెన్న గ్రామంలో సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, దుద్దేకుంటలో మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, స్థానిక నాయకులు, అధికారులతో కలసి సోమవారం ఉదయమే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లను అందజేశారు.బెళుగుప్ప బీసీ కాలనీలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున , పిఎసిఎస్ చైర్మన్ కంచి రాముడు మాట్లాడుతూ పింఛన్లు తీసుకునే వారి జీవితానికి, ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఎంతో భరోసా ఇస్తుందన్నారు. కొంతమంది ఇళ్లల్లో పింఛన్ వస్తుందన్న కారణంతో వృద్ధులను కుటుంబ సభ్యులు బాగా చూసుకుంటున్నారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు వందేళ్లు చల్లగా ఉండాలంటూ పింఛన్ల లబ్ధిదారులు ఆశీర్వదిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అందించడం తో పాటు పింఛన్లను టెన్షన్ గా 1 వ తేదీ ఉదయమే లబ్ధిదారులకు అందుతుందన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో బెళుగుప్ప తో పాటు, వివిధ గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తున్నారు. ఇంకా మూడున్నర ఏళ్ల కాలంలో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలకు తెలియజేస్తున్నారు. ఉత్సాహంగా నాయకులు, సంబంధిత అధికారులు ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను అందజేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మండల వ్యాప్తంగా 5618 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులు ఉండగా మధ్యాహ్నం 3గంటలకే 5034 మంది లబ్ధిదారులకు పింఛన్లను అందించి 89.60 శాతం నమోదయినట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు



బెళుగుప్పలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య



గుండ్లపల్లిలో అధికారులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్న టిడిపి నాయకులు దేవప్ప



బెళుగుప్పలో పెన్షన్ అందజేస్తున్న టిడిపి నాయకులు పర్వతప్ప. పింఛను అందజేస్తున్న బెళుగుప్ప పిఎసిఎస్ చైర్మన్ కంచి రాముడు. నక్కలపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు వెంకట్రామిరెడ్డి

## శ్రీ ఆంజనేయ వాహనంపై చెన్నకేశవ స్వామి దర్శనం

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
యాడికి మండల కేంద్రంలో వెలసిన శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ ఆంజనేయ వాహనంపై శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఆలయం నందు అర్చకులు భక్తులు ఆధ్వర్యంలో ఉదయం నిత్య పూజలు ప్రత్యేక పూజలు కార్యక్రమం నిర్వహించారు. ప్రాభాతిక మంగళ వాయిద్య, గీతా మంగళహారతులు గంగాహరణం (బిందెసేవ) ఆగమనిహిత కార్యక్రమం గ్రామం నందు బలిహరణాలు భగవంతుని తిరుమజ్జ నాధులు ఆరాధన, సహస్రనామ పూజ, ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి ఊరేగించారు.

**విశ్వరూప సందర్శన..**
మంగళహారతి, మంత్రపుష్పాల సమర్పణ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు. ధ్వజారోహణ కార్యక్రమం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు నిర్వహించారు. రాత్రి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి శ్రీ ఆంజనేయ వాహనంలో ఉంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామివారి ఆలయం వద్ద నుండి చిన్న రథంపై కెనరా బ్యాండ్, పాత పోలీస్ స్టేషన్ సర్కిల్. లాలాల వీధి. వైశ్య విధి. కోట వీధి.పెద్దమ్మతల్లి ఆలయం మీదుగా స్వామి వారి ఆలయానికి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకారాలతో
శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి మూలవిరాట్



శ్రీదేవి భూదేవి సమేత శివలక్ష్మి చెన్నకేశవ స్వామివారికి ప్రత్యేక అలంకరణ



శ్రీ ఆంజనేయ వాహనంలో శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఊరేగింపు. బ్రహ్మోత్సవాలలో భక్తుల సందడి



సి.వి.రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీ జ్యోతి హై స్కూల్ ఉపాధ్యాయుల బృందం

# శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతోనే మానవాళి అభివృద్ధి

**బత్తలపల్లిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం**

**బత్తలపల్లి (తెలుగోడు), జనవరి 28 :**
మానవాళి సమగ్ర అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత విజ్ఞానానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చిన మహనీయ శాస్త్రవేత్త సి.వి.రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్, ప్రయోగాలు, ఎగ్జిబిట్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. తమ మోడళ్ల పనితీరును వివరిస్తూ దైనందిన జీవితంలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ఉపయోగాలను విద్యార్థులు స్పష్టంగా వివరించారు. 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణ ద్వారా దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన ఘనత సి.వి. రామన్‌కే దక్కుతుందని వక్తలు కొనియాడారు. ఆయన ఆవిష్కరణకు గుర్తుగా ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఆధునిక ప్రపంచంలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం లేకుండా జీవితం ఊహించలేమని పేర్కొంటూ, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులు తయారు చేసిన నమూనాలు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా, సైన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి శాస్త్రీయ పద్ధతుల గురించి, సర్ సి. వి. రామన్ జీవిత చరిత్ర గురించి, విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. తరువాత సైన్స్ ఉపాధ్యాయులు యంజారప్ప, వనజమ్మ, షణ్ముగం, మురళి, లను సన్మానించారు. తరువాత విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మాదరులను విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ, ఉపాధ్యాయులు మహాదేవప్ప, శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి, హరికుమార్, చంద్రబాబు, తశ్నిమ్, చంద్రమౌళి, మారుతీప్రసాద్, సంతోష్, కొందండపాణి, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు యంజారప్పను సన్మానించిన తోటి ఉపాధ్యాయులు
ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు



విరూప సముద్రంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్. గణేష్ ,సచివాలయ సిబ్బంది
దేవగానపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ కృష్ణమూర్తి మండల డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంత

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ

**అమరాపురం (తెలుగోడు), జనవరి 28 :**
శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు దేవగానపల్లి గ్రామంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు సచివాలయ సిబ్బంది మహాలక్ష్మి,, నవీన్ కుమార్ ఇంటింటా పింఛన్లను పంపిణీ చేశారు. వీరప సముద్రం గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్ గణేష్ సచివాలయ సిబ్బందితో ఇంటింటా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేశారు. నాగోనపల్లి గ్రామంలో మాజీ డీలర్ సిద్దేశ్వర, సచివాలయ సిబ్బంది రమేష్ తో ఇంటింటా పింఛన్లు పంపిణీ చేశారు. బంగారు పాల్యం గ్రామంలో డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.



బంగారు పాల్యంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్న డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి .
నాగోనపల్లిలో మాజీ డీలర్ సిద్దేశ్వర సచివాలయ సిబ్బందితో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 28 :**
అమరాపురంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్ర శ్రీనివాసు మూర్తి, కృష్ణారెడ్డి. ఆధ్వర్యంలో భారత విజ్ఞాన గని సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర, శ్రీనివాస్ మూర్తి, కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ భారత దేశ వైజ్ఞానిక శాస్త్ర రంగంలో ఎవ్వరూ చేయలేని పరిశోధనలను అత్యంత చౌకగా, సునాయసంగా చేసి ప్రపంచ వినువీధుల్లో భారతదేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార. వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను అత్యంత శక్తివంతమైన దేశంగా, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికగా నిలిపి ,తన "రామన్ ఎఫెక్ట్" ద్వారా భౌతిక శాస్త్రంలో తొలి నోబుల్ అవార్డు అందుకొంటూ, ప్రతిష్టాత్మకమైన భారతరత్న పొంది, వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా నిలిచిన కాంతి పుంజం జ.ఎ.రామన్.ఆయన మాటల్లోనే చెప్పాలంటే "కష్టపడి పని చేయండి, ఆలోచించండి, కొత్తవి కనుగొనండి" అన్న జ.ఎ.రామన్ సందేశం నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అతిథులకు స్వాగతం స్వాగతం విద్యార్థులు



సభలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

# ఆపదలో హనుమంత్రాయప్ప

**ఆపన్న హస్తంలా నిలిచిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు..**

**అగళి (తెలుగోడు), జనవరి 28 :**
ఆపదలో ఉన్న పేదలకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు ఆపన్న హస్తంలా నిలుస్తున్నారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని మాల వీధిలో నివసిస్తున్న హనుమంతరాయప్ప అనే వ్యక్తి శరీరంలో చక్కెర శాతం 550 కి పెరిగి అలాగే తెల్ల రక్త కణాలు పూర్తిగా తగ్గిపోయి బాధపడుతూ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు హనుమంతరాయప్పకు సహాయంగా నిలిచారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు ఖర్చులన్నీ భరిస్తూ తన సొంత కారులో శనివారం కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి తన ఆరోగ్య పరిస్థితి సాధారణ స్థితికి వచ్చేంతవరకు దాదాపు ఐదారు గంటల పాటు వైద్య సేవలు చేయించి తిరిగి తన సొంత కారులో స్వగ్రామానికి తీసుకుని వచ్చి వారి కుటుంబానికి అప్పజెప్పి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గమనించిన గ్రామ ప్రజలు ఆపదలో ఉన్న వారికి శివరాములు బాసటగా నిలుస్తున్నారని అన్నారు.ఆయనకు బాధిత కుటుంబీకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




బాధితునికి వైద్యం చేయించి తీసుకొస్తున్న శివరాములు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న జనసేన సమన్వయ కర్త రంగస్వామి

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
గొట్టుగురికి గ్రామ నివాసి నాగభూషణ వివాహానికి మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి పాల్గొన్ని వధువరులను అశిర్వదించారు. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి తోపాటు గిరిష్,రామరాజు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న జనసేన నాయకులు

# పెన్షన్ పంపిణీ

**మండల కన్వీనర్ నాగరాజు ..**

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
మడకశిర శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎం స్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మడకశిర మండలం కల్లుమర్రి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నాగరాజు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పంచాయతీ అధ్యక్షులు కదిరి నరసింహమూర్తి డీలర్ మధుసూదన్ ఆయకట్టు సర్పంచ్ పెద్ది మూర్తి శాంతారామ్ సిద్ధప్ప పాల్గొన్నారు.



పెన్షన్ పంపిణీ చేస్తున్న మండల పార్టీ కన్వీనర్ నాగరాజు

# ఎంజెఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**అమరాపురం (తెలుగోడు), జనవరి 28 :**
అమరాపురంలో ఎం.జె.ఎం. ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు ప్రధానోపాధ్యాయుడు సాల్మన్ షాజీ, కస్పాండెంట్ వనమాల ఆధ్వర్యంలో ప్రారంభమైనది. చిన్నపిల్లలచే సైన్స్ సంబంధించిన ప్రదర్శన, చిత్రపటాలు, వాటర్ సైకిల్, స్కూల్ విలేజ్ తదితర వాటిని ప్రదర్శించారు. ఇతర పాఠశాల పిల్లలకు స్వాగతం పలికారు. వీటిని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పాఠశాల విద్యార్థులు, తల్లితండ్రులు చూసి ఆనందించారు. ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




సైన్స్ ఎగ్జిబిషన్లో వివరిస్తున్న విద్యార్థులు



సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులు




జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం
సైన్స్ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు షాల్మన్ షాజీ

# కుంచటిగ వక్కలిగల సంఘం డైరెక్టర్‌గా నరసింహారెడ్డి నియామకం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 28 :**
రోళ్ళ మండలం కుంచిటిగా వక్కలిగ డైరెక్టర్‌గా తనను ఎన్నుకొన్నట్లు డైరెక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. శనివారం ఎంపిక చేశారని తెలిపారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి (తెలుగోడు), జనవరి 28 :**
గుత్తి పట్టణం తాడిపత్రి రోడ్‌లోని నురాన్ మసీద్‌లో రంజాన్ పురస్కరించుకొని శనివారం ముస్లిం సోదరులకు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో గుత్తి పట్టణ అధ్యక్షులు చౌదరి విందు ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత గుమ్మనూరు ఈశ్వర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మైన నెలలో ముస్లిం సోదర సోదరీమణులకు విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండలం టిడిపి నాయకులు ఎంకే చౌదరి, లక్ష్మీ రంగయ్య జక్కలచెరువు ప్రతాప్ చికెన్ సీన మహమ్మద్ షఫీ టైలర్ భాష మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొని విజయంతో చేయడం జరిగినది.



ఇఫ్తార్ విందుకు హాజరైన గుమ్మనూరు ఈశ్వర్ తదితరులు



యువనేత గుమ్మనూరు ఈశ్వర్‌ను సన్మానిస్తున్న దృశ్యం. పోస్టర్లు ఆవిష్కరిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

# విష్ణు విన్యాసం మూవీ లీక్ అందుకే త్వరగా విడుదల చేశాం




'విష్ణు విన్యాసం' మూవీ లీక్ అవడం వల్ల చాలా విషయాలు జరిగాయని అందుకే వారం గ్యాప్‌తో తన రెండు సినిమాలు విడుదల చేయాల్సి వచ్చిందని శ్రీవిష్ణు తెలిపారు. ఆయన కథానాయకుడిగా యదునాథ్ మారుతీరావు దర్శకత్వంలో రూపొందిన కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. నయన్ సారిక కథానాయిక. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ చక్కటి వినోదాన్ని పంచుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీవిష్ణు మాట్లాడారు. 'సినిమా లీక్ అవడం వల్ల షూటింగ్ హడావుడిగా అయిందన్నారు. స్క్రిప్ట్‌లో ఏమైనా మార్పులు చేశారా' అని అడగ్గా, 20 రోజుల పనిని ఏడు రోజుల్లో రాత్రి, పగలూ విరామం లేకుండా చేయాల్సి వచ్చింది. టీమ్ అంతా సహకారం అందించారు. అలా చేస్తేనే ఈ టైమ్‌కు రాగలిగాం. పూర్తి ఎ÷-లానింగ్ లేకుండా ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాల్సి వచ్చింది. దానివల్లే రెండు సినిమాలు ఒకదాని తర్వాత ఒకటి వచ్చాయి. చెన్నై నుంచి ఈ సినిమాను లీక్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశాం. దీనిపై కేసు నడుస్తోంది. మా నిర్మాతని బ్లాక్ మెయిల్ చేశారు. ఆయనను బెదిరిస్తూ వాళ్లు పెట్టిన సందేశాలు, ఛాంబర్‌కు మేము చేసిన ఫిర్యాదులు అన్నీ మా దగ్గర ఉన్నాయి. భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాలి. ప్రతి రీల్‌కు నిర్మాతను బ్లాక్ మెయిల్ చేశారు. విడుదల ముందురోజు వరకూ ఇదంతా జరిగింది. ఆ విషయంలో నిర్మాత చాలా ఇబ్బందిపడ్డారు. అలాగని మమ్మల్ని ఆందోళనకు గురి చేయలేదు' అని శ్రీవిష్ణు తెలిపారు.నిర్మాత సుమంత్ నాయుడు మాట్లాడుతూ.. 'వరుసగా ఈ సినిమాకు సంబంధించిన వీడియోలను నాకు పంపారు. ఆ సందేశాలు చూడగానే నా భవిష్యత్ కళ్ల ముందు కనపడింది. మా యూనిట్ నుంచే తెలియకుండా సన్నివేశాలు వెళ్లిపోయాయి. మాకు సినిమా క్లిప్‌లను పంపిన నెంబర్‌ను ట్రేస్ చేశాం. ఆ తర్వాత ఛాంబర్‌లో ఫిర్యాదు చేశాం. చాలా మానసిక క్షోభ అనుభవించాం. పరిస్థితి అదుపు తప్పడంతోనే మిగిలిన షూటింగ్ వేగంగా పూర్తి చేసి, ఈ సినిమాను తీసుకురావాల్సి వచ్చింది. అంతేకానీ, 'మృత్యుంజయ్' మూవీకి పోటీగా దీన్ని విడుదల చేయాలన్న ఉద్దేశం మాకు లేదు. ఆ చిత్ర నిర్మాత పరిస్థితిని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా అని అన్నారు.

# వెంకటప్పనాయుడుగా మోహన్ బాబు




కలెక్షన్ కింగ్ డాక్టర్ మోహన్ బాబు మరోసారి వెండితెరపై తన గంభీరమైన నటనతో అలరించబోతున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగపురం' అనే క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మోహన్ బాబు పోషిస్తున్న 'వెంకటప్పయ్య నాయుడు' పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో మోహన్ బాబు లుక్ ఎంతో పవర్ ఫుల్ గా, రాజసంతో ఉట్టిపడుతోంది. గర్వం, ధైర్యం కలగలిసిన ఒక గంభీరమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది. 'మహాసముద్రం', 'మంగళవారం' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న దర్శకుడు అజయ్ భూపతి, మోహన్ బాబును ఒక సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకి పరిచయం కాబోతుండగా.. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాశా థడాని హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాతలు అశ్వినీదత్, జెమిని కిరణ్ ఈ చిత్ర నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు.

# హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం పాట విడుదల

అన్షు ,వాసవి గణెళిషన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిల్మ్స్ విడుదల చేస్తుండటంతో ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు భారీ స్పందన రాగా, తాజాగా ఈ చిత్రం నుంచి 'మంగళస్నానం' అనే హార్ట్ టచింగ్ ఎమోషనల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. పాట ఒక తండ్రి తన కూతురిని ఎంత అల్లారుముద్దుగా పెంచుకుంటారో, ఆమెపై ఎంతటి ప్రాణాన్ని పెట్టుకుంటారో అద్భుతంగా ఆవిష్కరించింది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ఈ గీతం అద్దం పడుతోంది. ఎస్.ఎస్. చిరంజన్ హృద్యమైన సాహిత్యం అందించగా, యోగి సురేష్ మరియు విహా తమ గాత్రంతో ప్రాణం పోశారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 'తండ్రీకూతుళ్ల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమను ఈ పాటలో చూపించాం. ఈ సినిమా కేవలం యువతకే కాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక చక్కని కుటుంబ కథా చిత్రం. నా నిజ జీవితంలో నేను చూసిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించాను. యువతకు కావాల్సిన హుషారును ఇస్తూనే, ఒక సరికొత్తథ్రిల్‌ను ఈ సినిమా పంచుతుంది' అని తెలిపారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ.. 'సినిమా ప్రథమార్థం అంతా యూత్‌ఫుల్ కంటెంట్‌తో ఎంట్టంల్గ÷న్ చేస్తే, ద్వితీయార్థంలో ఒక మెచ్యూర్డ్ పాయింట్ ఉంటుంది. సమాజంలో బాధ్యతాయుతమైన విషయాన్ని వినోదాత్మకంగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూశాక ఒక బాధ్యతను గుర్తిస్తారు. నటీనటులందరూ చాలా సహజంగా నటించారు. కచ్చితంగా ఇది పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది' అని ఆశాభావం వ్యక్తం చేశారు.




# స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది.ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రిహీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలకపాత్ర పోషిస్తుండగా, సీనియర్ నటి కాంచన కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటివరకు చూడని విధంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో పాటు పోలీస్ డ్రామా ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు టీజర్ సూచిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలతో పాటు చైనీస్, కొరియన్ సహా పలు విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానుంది.

# మార్చి 6న మృత్యుంజయ విడుదల

టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ జంటగా నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ' ట్రైలర్ తాజాగా విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్ర ట్రైలర్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్ వేదికగా విడుదల చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సుకుమార్ శిష్యుడు శ్రీ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు క్రైమ్ బ్యూరోలో ఉద్యోగం సంపాదించలేకపోయినా, తన టాలెంట్‌తో ఒక సంక్లిష్టమైన మిస్టరీని ఛేదించే ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. 'సామజవరగమన' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై మంచి క్రేజ్ నెలకొంది. కాళ భైరవ సంగీతం, లెజెండరీ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ పనితనం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే 'విష్ణు విన్యాసం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శ్రీవిష్ణు, వారం రోజుల వ్యవధిలోనే మార్చి 6న 'మృత్యుంజయ'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్ ప్రియులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.